RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం

రంగారెడ్డి: ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 161 ఆదివారం 28-6-2025 పేజీలు : 08

**విలేకరులు కావలెను**

నేటి సత్యం పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

# గ్లోబల్ సిటీగా హైదరాబాద్..
# శరవేగంగా అభివృద్ధి !



హైదరాబాద్ : తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేగంగా ముందుకు వెళ్తోంది. శనివారం శేరిలింగంపల్లిలో శిల్పా లేఅవుట్ ఫేజ్-2 వద్ద నిర్మించిన కొత్త ఫ్లైఓవర్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన నగర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రకటనలు చేశారు. ఈరోజు (జూన్ 28న) ప్రారంభించిన ఈ ఫ్లైఓవర్ నగర ట్రాఫిక్ సమస్యల తగ్గింపులో భాగంగా కీలక పాత్ర పోషిస్తుందని సీఎం పేర్కొన్నారు. శేరిలింగంపల్లితో పాటు మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల ట్రాఫిక్‌ను సమర్థవంతంగా మేనేజ్ చేయడంలో ఇది ఉపయోగపడనుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పీజేఆర్ సేవలను గుర్తు చేస్తూ ఆయన ప్రజల పక్షాన పోరాడిన నేతగా గుర్తింపు పొందారని సీఎం అన్నారు.

- ఎన్ కన్వెన్షన్' తొలగించాక నాగార్జున ప్రభుత్వానికి 2 ఎకరాలు అప్పగించారు ! : రేవంత్ రెడ్డికితాబు
- హైదరాబాద్ అభివృద్ధి ఆగదన్న రేవంత్ రెడ్డి
- కంచ గచ్చిబౌలి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత
- కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ
- ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా అభివృద్ధి యజ్ఞం ఆగదన్న ముఖ్యమంత్రి
- కాలుష్య నియంత్రణకు 3 వేల ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్‌లో తాగునీటి సమస్యలు తొలగించడంలో పీజేఆర్ పోరాటం కీలకమని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ తన పాలనను ప్రజల కోసం అంకితమిస్తూ ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం చేసిన ఒక ఆసక్తికర వ్యాఖ్య ప్రత్యేకంగా నిలిచింది. గతంలో ఎన్ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి అనుమతులు లేకపోవడంతో హైడ్రా అధికారులు ఆ కట్టడాన్ని కూల్చివేశారు. దాదాపు 3.3 ఎకరాల చెరువు భూమిని ఆక్రమించారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. నటుడు అక్కినేని నాగార్జున స్వయంగా ముఖ్యమంత్రి వద్దకు వచ్చి, చెరువు అభివృద్ధికి 2 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించారని సీఎం వెల్లడించారు. "నగర అభివృద్ధిలో నేనూ ఒక హీరోలా ఉండాలనుకుంటున్నాను" అంటూ నాగార్జున చెప్పిన మాటలను సీఎం ప్రస్తావిస్తూ ప్రశంసలు కురిపించారు. గచ్చిబౌలి, హైటెక్ సిటీ వంటి ప్రాంతాలు ఇప్పుడు 24/7 జీవించే నగరాలుగా మారిపోయాయని సీఎం పేర్కొన్నారు. ఈ ప్రాంతాల నుంచే రాష్ట్రానికి అత్యధిక పన్నులు వసూలవుతున్నాయని తెలిపారు.

హైదరాబాద్ అభివృద్ధికి దశల వారీగా కృషి చేసిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డిల పాత్రను సీఎం రేవంత్ గుర్తు చేశారు. "ఒకప్పుడు హైటెక్ సిటీ, సైబరాబాద్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామంటే ఎవ్వరూ నమ్మలేదు. కానీ వారు వేసిన పునాదులపైనే ఈరోజు నగర అభివృద్ధి నిలబడి ఉంది" అని అన్నారు. హైదరాబాద్‌లో ఢిల్లీ, ముంబై, చెన్నై లాంటి మెట్రో నగరాల్లో ఎదురయ్యే సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. హైడ్రా ప్రాజెక్టు ద్వారా నాలాలు, చెరువుల పరిరక్షణ జరుగుతోందన్నారు. నగ ఆటోలు ప్రవేశపెట్టే పనిలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ వాహనాలపై పన్ను మినహాయింపు ఇస్తున్నామని గుర్తు చేశారు. 2029 నాటికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా విస్తరించే అవకాశం ఉందని సీఎం ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యేలు అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తే, ప్రభుత్వం పూర్తి మద్దతుతో

మిగతా 2లో



## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి...
## 16 మంది సైనికుల మృతి

- ఉత్తర వజీరిస్థాన్‌లో సైనిక కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి
- ఘటనలో 16 మంది పాక్ సైనికులు దుర్మరణం
- 24 మందికి పైగా గాయాలు, వారిలో పౌరులు కూడా ఎలుడు ధాటికి రెండు ఇళ్ల పైకప్పులు కూలి ఆరుగురు చిన్నారులకు గాయాలు
- తామే దాడికి పాల్పడినట్టు ప్రకటించిన పాకిస్థానీ తాలిబన్లు ఆఫ్ఘన్‌లో తాలిబన్ల పాలన తర్వాత పాక్‌లో పెరిగిన హింస

పాకిస్థాన్ : పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మరోసారి నెత్తురు చిందింది. ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో సైనిక కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థానీ తాలిబన్లు జరిపిన ఆత్మాహుతి దాడిలో 16 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పౌరులతో సహా మరో 24 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. శనివారం జరిగిన ఈ సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. స్థానిక ప్రభుత్వ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ వచ్చి సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించి సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసమయ్యాయి. పేలుడు తీవ్రతకు సమీపంలోని రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోయాయని, ఫలితంగా ఆరుగురు చిన్నారులు గాయపడ్డారని జిల్లాలోని ఒక పోలీస్ అధికారి

మిగతా 2లో



## మీడియా సంస్థలపై కేటీఆర్ ఫైర్..
## చట్టపరమైన చర్యలకు సిద్ధం

- కొన్ని మీడియా సంస్థలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర ఆగ్రహం తనపై, పార్టీపై విషం కక్కుతున్నారని తీవ్ర ఆరోపణలు
- అందరిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టమైన హెచ్చరిక వ్యక్తిత్వ హననంతో కుటుంబం, మిత్రులు ఆవేదన చెందుతున్నారని వెల్లడి
- ఈ దాడుల వెనుక ఎవరున్నారో తనకు తెలుసన్న కేటీఆర్ భౌతిక దాడికి ఆస్కారం లేదన్న కేటీఆర్

హైదరాబాద్ : ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఎన్నటికీ ఆస్కారం ఉండకూడదని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ సూచించారు. శాంతియుతంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఫోన్ ట్యాపింగ్ పై ఒక ప్రైవేటు ఛానల్ ప్రసారం చేసిన కార్యక్రమంపై ఆగ్రహించిన బిఆర్ఎస్ కార్యకర్తలు ఆ ఛానల్ కార్యాలయంపై దాడి చేసి విధ్వంసం సృష్టించారు.. దీనిపై స్పందించిన కెటిఆర్ ఇటువంటి దాడులు మంచివి కాదంటూ తమ పార్టీ నేతలకు, కార్యకర్తలకు హితవు పలికారు.. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. రేవంత్‌రెడ్డి లాంటి నేతలు ఈ రాష్ట్రాన్ని నడిపిస్తుంటే, అబద్ధాలు, దుష్ప్రచారం అంశాలుగా సమాజంలో రోజువారి సాధారణ అంశాలుగా మారిపోతాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో భౌతిక

మిగతా 2లో

## సింగరేణి ప్రమాద బీమా పథకం
## దేశానికి ఆదర్శం : భట్టి విక్రమార్క



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ.1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అందచేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ ఫూలే ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృతి చెందిన రామగుండం- 1 ఏరియాకు చెందిన స్పోర్ట్సు మెన్ పెండ్రి రంజిత్ కుమార్ భార్య శ్రీలతకు అందచేశారు. సింగ్రేణి కార్మికుడు పెండ్రి రంజిత్ కుమార్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య శ్రీలత రూ.1.2 లక్షల ప్రమాద బీమా కింద చెల్లించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా 2లో



## ప్రియాంక జీ.. రేవంత్‌కు మొట్టికాయలు వేయాల్సిందే : హరీశ్ రావు

హైదరాబాద్ : ఎన్నికల మందు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హడావుడి చేశారని, ఇప్పుడు అది ఎక్కడికి పోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. శనివారం నాడు తెలంగాణ భవన్ లో నిరుద్యోగులు ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ మద్దుతు ఇవ్వాలని కోరారు. అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగుల సమస్యల

మిగతా 2లో

## ఓ ఫోన్‌కాల్‌తో చిక్కుల్లో లేడి ప్రధాని



థాయ్‌లాండ్ : థాయ్‌లాండ్‌లో నిరసనకారులు రోడ్ల పైకి చేరారు. ప్రధాని పెటోనగటరన్ షిన్వత్రా రాజీనామాకు డిమాండ్ చేస్తూ బ్యాంకాక్‌లో ప్రదర్శనలు చెలరేగాయి. బ్యాంకాక్ వీధుల్లో రణరంగం పరిస్థితి ఏర్పడింది. కాంబోడియా మాజీ ప్రధాని హున్ సేన్‌తో దేశ ప్రధాని ఫోన్ కాల్ వీడియో లీక్ కావడంతో రాజకీయ సంక్షోభ పరిస్థితి నెలకొంది. అందాల యువతి షిన్వత్రా కాంబోడియా నేతతో దేశ సైనికాధికారుల నుంచి

మిగతా 2లో



## ఆశ్రితుల స్టేడియంపై దాడులు..
## రక్తసిక్త గాజాలో 49 మంది మృతి

ఇజ్రాయెల్ : గాజా తిరిగి రక్తసిక్తం అయింది. ఇజ్రాయెల్ శనివారం జరిపిన దాడులలో కనీసం 49 మంది చనిపోయారు. ఓ వైపు కాల్పుల విరమణ యత్నాలు కొలిక్కి వస్తున్న దశలోనే ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం అయ్యాయి. శుక్రవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ ఇజ్రాయెల్ దాడులు సాగాయి. ఇప్పటికే దాడులతో తల్లడిల్లుతున్న గాజాలో పాలస్తీనియన్లు దెబ్బమీద దెబ్బలతో అమానవీయ స్థితిలో గడపాల్సి వస్తోంది. ఆకలి బాధలు మిక్కుటం అయ్యాయి. పలు ప్రాంతాలలో పసివారు

మిగతా 2లో



## అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'.. శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!

- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా
- శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ
- భారత మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు ఇది తొలి అడుగు అని పేర్కొన్న ప్రధాని అంతరిక్షం నుంచి చూస్తే భూమిపై సరిహద్దులే కనిపించవన్న శుక్లా

భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది. భారత వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాడు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సంభాషణలో భాగంగా శుక్లా 'భారత్ మాతా కీ జై' అని నినదించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. శుభాంశు శుక్లా ప్రయాణం దేశ ప్రతిష్ఠను మరింత పెంచిందని కొనియాడారు. "మీరు మిషన్ కోసం భౌతికంగా దేశానికి దూరంగా ఉన్నప్పటికీ, 140 కోట్ల మంది భారతీయుల హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు. మీ ఈ చారిత్రక యాత్ర

మిగతా 2లో

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
ఆదివారం 29 జూన్ 2025

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తక్షణమే అమలు చెయ్యాలి...



**కొల్లాపూర్, జూన్ 28 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన "రాజీవ్ యువ వికాస్ పథకాన్ని" వెంటనే అమలు చేయాలని కొల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు కేతూరి నారాయణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా కేతూరి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల దరఖాస్తులు తీసుకోవడం తప్ప అవి అమలుకు నోచుకోవడం లేదని ఆయన విమర్శించారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయకుండా కాలయాపన చేస్తు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ పార్టీ పాలకులు ప్రభుత్వం మాయమాటలు గారడీతో తెలంగాణ యువతను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించడానికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 50 వేల నుండి నాలుగు లక్షల వరకు ఇస్తామని 6000 వేల కోట్లు కేటాయించిందన్నారు. ఈ పథకానికి రాష్ట్రం లో ఉన్న నిరుద్యోగులు సుమారు 16 లక్షల 25 వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. జూన్ 02 వ తారీఖు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రాజీవ్ యువ వికాస్ పథకానికి సంబంధించిన లబ్ధిదారులకు నిధులను మంజూరు చేసి శాంక్షన్ లెటర్లను ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం ప్రచారం చేసి అమలు చేయకుండా వాయిదా వేస్తూ యువతను మోసం చేస్తున్నారని కేతూరి నారాయణ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు అందరికీ ఈ పథకం ద్వారా నిధులు మంజూరు తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధం గా సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా నిరుద్యోగ యువతీ యువకులకు ఈ పథకాన్ని అమలు చేయాలని, రాష్ట్రం లో ఖాళీ గా ఉన్న ఉద్యోగ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ను తక్షణమే అమలయ్యే దిశగా నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధం గా నిరుద్యోగ భృతి వరంగల్ యూత్ డిక్లరేషన్ ని కూడా అమలు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తం గా నిరుద్యోగ యువతను సమీకరించి బిజెపి ఆధ్వర్యం లో మంత్రుల, ఎమ్మెల్యేల కార్యాలయాలను ముట్టడిస్తామని కొల్లాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కేతూరి నారాయణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి..చందానగర్ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి



**నేటి సత్యం. చందానగర్. జూన్ 28** చందానగర్ డివిజన్ కేఎస్అర్ కాలనీలో నుతనంగా చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణా పనులను కాలని వాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి చందానగర్ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి గారు పరిశీలించారు..కాలని వాసులకు ఇబ్బందులు తలెత్తకుండా సిసి రోడ్డు నిర్మాణా పనుల పుర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.నిర్మించే రోడ్డు ఉపరితలం (సర్ఫేస్), సమతలంగా ఉండాలని, వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు.రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమణాలు పాటించకపోతే కఠన చర్యలు తీసుకోవాలని అదీకారులకు సుచించారు..ఈ కార్యక్రమంలో కాలని సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగారెడ్డి,రామారావు, సుందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా జర్నలిస్టు "స్వేఛ్ఛ" మృతి కి కొల్లాపూర్ లో జర్నలిస్టుల సంతాపం..



**కొల్లాపూర్, జూన్ 28(నేటి సత్యం ప్రతినిధి: యస్ . పి. మల్లికార్జున సాగర్)** కడజాతి దీనుల కోసం వారి బానిస సంకెళ్ల విముక్తి కోసం వారి హక్కుల కోసం స్వేచ్ఛాయుత జీవితం కావాలని పరితపించిన మన సోదరి మహిళా జర్నలిస్ట్" స్వేచ్ఛ" మన మధ్య భౌతికం గా లేక పోవడం జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్. రామచందర్, నియోజవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి, జిల్లా నాయకులు యస్.పి. మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్టులు బచ్చుల కూర కుర్మయ్య, సిపి నాయుడు, రమణ జీ, మల్లేష్ లు అన్నారు. శనివారం కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్ట్ స్వేచ్ఛ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి స్వేచ్ఛ మృతి కి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భం గా జర్నలిస్టులు మాట్లాడుతూ స్వేఛ్ఛ పుట్టుకతోనే బలహీనుల పక్షాన ఉండి బల వంతులకు వ్యతిరేకం గా పోరాటాన్ని అలమరుచుకుందన్నారు. జర్నలిస్టు జీవితం లో అనేక ఒడిదుడుకుల ఎదుర్కొని పేద ప్రజల గొంతుకగా నిలిచిందన్నారు. తెలంగాణ ఉద్యమం లో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. స్వేఛ్ఛ జర్నలిస్టు ఉద్యమ స్ఫూర్తి నేటి తరం లోని జర్నలిస్టులకు పూర్తిదాయకమన్నారు. జర్నలిస్ట్ రంగం లో ఏ యాజమాన్యం కింద పనిచేసినా అన్యాయానికి గురవుతున్న వారి పక్షాన స్వేఛ్ఛ నిలిచిందని స్వేఛ్ఛ మృతి తో జర్నలిస్టు వ్యవస్థ ప్రమాదం లో పడింది అనడానికి స్వేఛ్ఛ మృతి ఒక ఉదాహరణ అన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టుల హక్కుల కోసం అందరం ఒక్కటై నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మృతి చెందిన జర్నలిస్ట్ స్వేఛ్ఛ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్టు లు కార%శీ%గి గోవిందు, సురేందర్, స్వాములు, పరశు రాముడు, రాములు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులు దీక్షలు చేస్తున్నా..! మంత్రి " జూపల్లి" ఎందుకు పట్టించుకోవడం లేదు...?



**కొల్లాపూర్, జూన్ 28 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్).**

1999 నుండి నిత్యం తన వెంట ఉంటు రాజకీయం గా తన ఎదుగుదలకు ఐదుసార్లు కొల్లాపూర్ ఎమ్మెల్యే గా మూడు పర్యాయాలు మంత్రిగా కొనసాగేందుకు కృషిచేసిన కొల్లాపూర్ జర్నలిస్టులు తమకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా కొల్లాపూర్ శాసనసభ్యులు, మంత్రి జూపల్లి కృష్ణారావు జర్నలిస్టులను ఎందుకు పట్టించుకోవడం లేదా...? అర్థం కావడం లేదని

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్ విస్మయాన్ని వ్యక్తం చేశారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో ఆర్డిఓ కార్యాలయం ఎదుట తమ కు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని జర్నలిస్టులు గత 4రోజులు గా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు శనివారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్ నాయకత్వం లో సిపిఐ బృందం మద్దతు ప్రకటించింది.

ఈ దీక్షలలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రం నియోజవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి, జిల్లా నాయకులు యస్.పి. మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్టులు బచ్చలకూర కురుమయ్య, సిపి నాయుడు, రమణ, కారంగి గోవిందు, భాను, స్వాములు, సురేందర్, రాము, పరశురాముడులు కూర్చున్నారు.

దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఇప్పుడు అంతా ప్రజాస్వామ్య వ్యవస్థ సోషల్ మీడియా ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా అంతా మీడియా యుగం లో మనం అంత ప్రస్తుతం ఉన్నాం కానీ రోజులు చీకటి రోజులు ఒక మనిషికి మరో మనిషిలో జరిగే ప్రతి పరిణామాన్ని అక్షర అక్షరం అంతా కూడా సేకరించి ప్రపంచంలో ఉన్నటువంటి ప్రతి ప్రజల వద్దకు చేరావేయడానికి ఆనాటి ప్రథమ స్వాతంత్ర ఉద్యమం నుండి మొదలుకొని మొదటి ప్రపంచ యుద్ధ నుంచి మొదలుకొని ఫ్రెంచ్ ఉద్యమం వరకు తెలంగాణ విముక్తి ఉద్యమం ఏదైతే జరిగిందో ఆ పోరాటం మనకు భూమి ఉద్యమాలు జరిగినా ఎన్ని పోరాటాలు జరిగిన ఏ కుల పోరాటం జరిగినా ఏ పార్టీలపై అవినీతి వ్యతిరేక పోరాటం జరిగిన కనిపించి కనిపించినటువంటి ఒక అదృష్ట శక్తి ఉంటుందన్నారు. అలాంటి అద్భుతమైనటువంటి పాత్రను వహిస్తూ ఈ దేశంలోనే కాదు ఈ సమాజంలో ఎక్కడైనా సరే ప్రజలు ఏ పోరాటం చేసిన ప్రభుత్వాలు ఏ పథకాలు తీసుకొచ్చిన ఏ నిర్ణయాలు నిర్వహించిన ఆ నిర్ణయాలు ప్రజల్లోకి వెళ్ళడానికి వెళ్లిన నిర్ణయాల పట్ల ప్రజలు ఎంత సానుకూలంగా ఉన్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి లేదా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన గ్రామీణ గ్రౌండ్ పట్టణ మహా నగరాల్లో ఉన్నటువంటి ప్రజలు ఏ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఆ నిరసన కూడా తిరిగి ప్రభుత్వానికి తీసుకెళ్లడానికి ఇటు ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య ఒక వారధి ఈ పాత్రికేయ రంగం అనేటువంటి విషయాన్ని మనం అందరం కూడా గుర్తించాల్సిన అవసరం పయాజ్ అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు జర్నలిస్టుల సమస్యల గురించి ఆలోచించాలి విమర్శలు చేయాలని నా ఉద్దేశం కాదు గాని ఈ సమస్యను మీరు అనుకుంటే 24 గంటల్లో పరిష్కారం చేసి ఇక్కడున్న అర్హులైన ప్రతి విలేఖరికి మీరు ఇండ్ల స్థలాల ఇవ్వవచ్చునన్నారు. మరి వారెందుకు దీన్ని ఆ నెగ్లెన్స్ చేస్తున్నారో వారికి ఉన్న మేధస్సు వారికి కొల్లాపూర్ నియోజక వర్గం పట్ల ఉన్నట్టుండి అపూర్వ అనుభవం ఇవన్నీ కూడా మంత్రి జూపల్లి కృష్ణారావుకు అంతా తెలుసు.

1999లో ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు నుంచి ఈ విలేకరులకు సంబంధించినటువంటి ఇండ్ల స్థలాల డిమాండ్ చాలా ఉందన్నారు. మాజీ శాసనసభ్యులు హర్షవర్ధన్ రెడ్డి ప్రొసిడింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అక్కడ కూడా క్షమించరాని నిర్లక్ష్యం జరిగిందన్నారు. నేను ఒకటే అడుగుతున్నాను మీరు ఏం మాట్లాడినా మీరు ఎక్కడ ఏ కార్యక్రమం చేసిన ప్రజల్లోకి తీసుకెళు న్నటువంటి వాళ్ళు కాబట్టి దీంట్లో జిద్దులోకి తీసుకొచ్చి ఆ ఇగో విధానం తో పోవద్దని ఇక్కడ ఉన్నటువంటి పాలకులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు నేను రిక్వెస్ట్ చేస్తున్నాను అని ఆయన అన్నారు . మంత్రిగారే కాదు మంత్రిగారి కన్నా ఎక్కువగా పదవులు పొందాలనుకున్నట్టు వాళ్ళు పార్టీలో ఉన్నటువంటి అధికార పార్టీ నాయకులు అందరూ కూడా మీ నాయకత్వం పైన ఒత్తిడి చేయలన్నారు. ప్రజాస్వామ్యానికి పెద్ద పీఠమైనటువంటి జర్నలిజం సభ్యులు ఇలా అన్యాయం చేయవద్దన్నారు.

రాజకీయ పార్టీల దగ్గరికి వాళ్లు వాళ్ళని రమ్మని అడిగి ఈ రకమైనటువంటి కార్యక్రమాలు తీసుకోవడం అనేది చాలా దురదృష్టకరం అయినప్పటికీ వాళ్ళు జర్నలిస్టులు అయినప్పటికీ వాళ్ళు చేతులు ఉన్న కలాలు ఈ వ్యవస్థలను కూల దోయగలనటువంటి సత్తా జర్నలిస్టులకు ఉన్నప్పటికీ వాళ్ళు కూడా పౌరులు కాబట్టి వాళ్లు వాళ్ళకున్నటువంటి ఇచ్చిందో అడిగే స్వేచ్ఛ మాట్లాడే స్వేచ్ఛ ప్రశ్నించే స్వేచ్ఛ అనేది ఉందో దాటి అదారం గానే ఈరోజు వారు ప్రభుత్వాన్ని అడుగుతున్నారు.

ఇళ్ల స్థలాల మంజూరి కొరకు జర్నలిస్టులు చేస్తున్న రిలయ నిరాహార దీక్ష ల పోరాటం జయప్రదం కావాలని ఈ టెంట్ ఇలా నాలుగు రోజులు కొనసాగుతోంది నేను మొదట్లో అనుకోలేదు.

ఇళ్ల స్థలాల మంజూరి కొరకు జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేసేంతవరకు దారి తీసిన పరిస్థితులు మంత్రి జూపల్లి కృష్ణారావు రాజకీయ ఖాతా లోనే చేరుతుంది కాబట్టి మంత్రి జూపల్లి కృష్ణారావు పెద్దమనస్సు చేసుకొని ఒక గంట సమయం తీసుకుంటే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ సమస్య పరిష్కారం అవుతుందని ఆ దిశగా మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్తశుద్ధితో కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. కొల్లాపూర్ మంత్రి సొంత ప్రాంతం కాబట్టి ఈ ప్రాంతం లో ఆ విలేకరులు ఆందోళన చేస్తే , చేస్తున్నారు కాబట్టి అది మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రతిష్టకు అంతా కరెక్ట్ గా ఉండదు కాబట్టి వారు పెద్దమనస్సుతో అర్థం చేసుకోవాలన్నారు. మీరు ఒక సంఘం ఇంకో సంఘం గా విడిపోకుండా సంఘాలు ఏవైనాప్పటికీ కొల్లాపూర్ లో ఉన్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులందరూ సంఘాలకు అతీతం గా ఐక్య ఉద్యమాలు చేస్తే మరింత ఎఫెక్ట్ గా ఉంటుందని ఫయాజ్ జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు .

అన్ని సంఘాలు కూడా కలిసి రావాలి, అన్ని సంఘాల వాళ్ళు కూడా రిలే నిరాహార దీక్షలో భాగస్వామ్యం కావాలని, అందరు కూడా ఏకమై ఒక సమిష్టి ఉద్యమం చేయగలిగితే మరింత ఎఫెక్టివ్ గా ఉంటుందని కొల్లాపూర్ లో జర్నలిస్టులు ఇళ్లస్థలాల పంపిణీ కార్యక్రమాన్ని కిటికీలో జయప్రదం చేసుకోవచ్చని సిపిఐ నాయకులు ఫయాజ్ జర్నలిస్టులకు సూచించారు.

జర్నలిస్టుల ఇళ్ల సమస్య పెద్ద పని కాదు రాత్రికి రాత్రికి కార్పొరేటర్ సంస్థలకు వందల వేల ఎకరాలను 50 రూపాయలకు కట్టిపెడుతున్న ప్రభుత్వాలకు ప్రభుత్వ పాలకులకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం పెద్ద పని కాదనీ ఉండాల్సిందల్లా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను పక్కా గృహాలను పంపిణీ చేయాలని చిత్తశుద్ధి ప్రభుత్వాలకు పాలకులకు ఉండాలని హయాజ్ అన్నారు.

నాటి తెలంగాణ సాయుధ పోరాటంలోనూ రజాకారుల యుద్ధంలోనూ భారత దేశ స్వాతంత్ర సము పార్జన లోనూ పోరాడిన నిత్యమ వీరుల కుటుంబాలనుండి వచ్చిన ఎందరో నేడు జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని జర్నలిస్టులు తలుసుకుంటే ప్రజల పాలిత కంటక ప్రభుత్వాలుగా ఉన్న ప్రభుత్వాలను పూలదోచేందుకు అలాగే ప్రజలు కోరుకునే పార్టీలను పాలకులను అధికారంలోకి తీసుకువచ్చే సత్తా విచక్షణ జర్నలిస్టులకు ఉందనే విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తించి జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలను తెగేంతవరకు లాగి సాగ తీయకుండా 24 గంటల్లో జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా ఇళ్ల స్థలాలను పక్కా గృహ నిర్మాణాలను మంజూరు చేసే దిశగా కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్తశుద్ధితో కృషి చేయాలని చేస్తారని ప్రయాజ్ అన్నారు.

వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రి జూపల్లి కృష్ణారావును డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు చేస్తున్న పోరాటానికి సిపిఐ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందనీ ఆయన అన్నారు.

ఇంకా ఈ సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు ఆర్. ఇందిర, మామిడి చెట్ల వెంకటస్వామి, తుమ్మల శివుడు, ఎం.డి. యూసుఫ్ తదితరులు ప్రసంగిస్తూ జర్నలిస్టులు కోరే డిమాండ్ ఇళ్లస్థలాల పంపిణీ గొంతమ్మ కోరికలు కావని పాలకులు ప్రభుత్వాలు స్పందించి వెంటనే న్యాయ బద్ధం గా డిమాండ్ చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్లస్థలాల పంపిణీ, పక్కా గృహ నిర్మాణాల లను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని పాలకులను డిమాండ్ చేశారు.

# కొల్లాపూర్ నియోజకవర్గాన్ని పారిశ్రామిక రంగంగా తీర్చిదిద్దాలి ...

కొల్లాపూర్ జూన్ 28 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్) ప్రకృతి సహజ సిద్ధం గా ఎన్నో వనరులు ఉన్న కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని పారిశ్రామిక రంగం గా అభివృద్ధి చేయాలనీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ఎస్ఎండి ఫయాజ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశం లో ఫయాజ్ మాట్లాడుతూ నేడు కేంద్రం లో మూడోసారి అధికారం లోకి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం హెూం మినిస్టర్ అమిత్ షా ఈ దేశం లో కమ్యూనిజాన్ని రూపుమాప చేయాలనే ఆలోచనతో ఆపరేషన్ కాగర్ అనేటువంటి ఒక దుర్మార్గ ఆపరేషన్ చేపట్టిందన్నారు.

నిజానికి టెర్రరిజాన్ని అంతం చేయాలని శాంతిని నెలకొల్పాలని ఈ ఆపరేషన్ చేసి ఉంటే కమ్యూనిస్టులు దీన్ని అంత గా వ్యతిరేకించే వాళ్ళు కాదు కానీ ఈరోజు అమిత్ షా వారి మిత్రుడు అయినటువంటి ఆదాని కి లాభాన్ని చేకూర్చడానికి అడవి సంపదను మొత్తం కార్పొరేట్ శక్తులకు విదేశీ శక్తులకు దోచిపెట్టడానికి ఆపరేషన్ కంగార్ ను సృష్టించి అమాయకులైనటువంటి అక్కడున్న గిరిజనుల ప్రాణాలను తీయడం జరుగుతోంది అని, అమాయకులైన ఆదివాసీలను గిరిజనులను హతమార్చినటువంటి ఈ దారుణమైనటువంటి చర్యను సిపిఐ గా తీవ్రం గా ఖండిస్తున్నాం అని ఫయాజ్ అన్నారు. మంత్రి అమిత్ షా వచ్చే మార్చ్ 22 నాటికి నక్సలైట్లను అంతం చేయడం అనేటటువంటి భాష చాలా విచిత్రకరమైనటువంటిది అని ,దేశం లో ఏ అసాంఘిక శక్తులైన సరే మాతో చర్చించండి అని ముందు ప్రభుత్వం ఆహ్వానించాలి అని ఫయాజ్ అన్నారు. ఒక ప్రజాస్వామ్య శాంతి స్వభావం కలిగినటువంటి దేశం ఆ దేశానికి ఒక హెూమ్ మినిస్టర్ గా ఉన్నటువంటి అమిత్ షా వాళ్ళతో చర్చించాల్సింది పోయి, వాళ్ళు చర్చలకు మేము సిద్ధమని ఆ మావోయిస్టు పార్టీ వాళ్ళు చెప్తున్నా ఒక్కొక్కరిని పట్టుకెళ్ళి అగ్ర నాయకులను అందరిని కూడా ఎన్కౌంటర్ చేసి వారి శవాలను కూడా వారి కుటుంబాలకు ఈయకుండా చేస్తున్నటువంటి ఈ దుర్మార్గపు చర్య హెూ%శీ% మంత్రి చెయ్యడం కరెక్ట్ అనేది కాదు అని ఫయాజ్ అన్నారు. నక్సలైట్ లో కూడా ఎవరైతే ఈ మావోయిస్టు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు మావోయిస్టు పార్టీలకు వాళ్లకు కూడా ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను ప్రస్తుతం మారిన పరిస్థితులు ఉంది కాబట్టి మీరు కూడా ప్రజల్లో ఉండాలి అందరూ కలిసి ఈ దేశం లో ఉన్నటువంటి ఎర్రజెండా మొత్తం కలిసి ఈ దేశం లో ఉన్న పీడితుల్ని పీడించే బూర్జువశక్తుల పైన పెద్ద ఎత్తున పోరాటం చేస్తే ఈ దేశం లో విప్లవం రావడం ఎంతో దూరం వుండదు కాబట్టి మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వం కూడా అలా ఆలోచించాలని సిపిఐ నాయకులు ఫయాజ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ ఆపరేషన్ ఆపి మావోయిస్టు పార్టీతో చర్చలు జరిపించాలని ఈ బూటకపు ఎన్కౌంటర్లకు స్వస్తి పలకాలని సిపిఐ గా ఆల్ ఇండియా సమితి రాష్ట్ర సమితి జిల్లా నియోజకవర్గ సమితి కూడా డిమాండ్



చేస్తున్నాయి అని ఆయన అన్నారు., రెండో విషయం ఈరోజు రాష్ట్రం లో ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడం జరిగింది కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భాగ్య స్వాములుగా వాళ్లతో కలిసి ఓట్ షేడింగ్ ద్వారా మేమంతా కూడా ఈ ప్రభుత్వం లో భాగ్యస్థానం లో కూడా ఉండడం జరిగింది. కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానాలను అమలు చేసేటువంటి ప్రక్రియలో 100% అమలు చేయడం లో వాళ్ళు ఎందుకో చిత్తశుద్ధి చూయించినట్లు కనపడడం లేదు అని ఫయాజ్ అన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు ఎవరి పేర్లు ఉన్నాయి ఎవరి పేరు రాలేదు. అనేది గ్రామాలలో గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై చూపించాలి దరఖాస్తు చేసుకున్నటువంటి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి దరఖాస్తు చేసుకున్నటువంటి ప్రజలందరూ ఈ విషయంపై చాలా ఆయోమయం స్థితిలో ఉన్నటువంటి పరిస్థితి మనకు కనబడుతోంది తర్వాత ఈ రైతు భరోసా గాని లేకపోతే రుణమాఫీ గానీ ఇవన్నీ కూడా పూర్తిస్థాయిలో ఇప్పటికి కూడా రైతులకు అందడం లేదు ఇప్పుడు చూస్తే వర్షాకాలం ప్రారంభమవుతుంది రైతులంతా కూడా ఈ కార్తిలో మొత్తం వ్యవసాయల క్షేత్రాల్లోకి వెళ్లిపోయి ఆ విత్తనాలు వేసి అంత పంట పొలాల్లో వాళ్ళు పనుల్లో నిమగ్నమైన పరిస్థితి కానీ ఇలాంటి పరిస్థితుల్లో కూడా ఆ రైతులకు కావలసినటువంటి సౌకర్యాలు అందినప్పటికీ పూర్తిస్థాయిలో అందడం లేదనేటువంటి విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పెద్దలు గ్రహించాలని విత్తనాల పంపిణి చేయాలి నకిలీ విత్తనాలు గుర్తించి రైతులను ఆదుకోవాలి రైతులకు సరిపోయే విత్తనాలు కూడా ఎక్కడ ఉండేటువంటి పరిస్థితి కనబడడం లేదు అని ,మహిళలకు 2500 రూపాయలు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని కోటి ఆశలతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది ప్రజలందరూ కూడా నమ్మిశాతం మహిళలు ఓట్లు వేశారు కానీ ప్రభుత్వం వచ్చి ఎన్ని రోజులు అయినప్పటికీ సంవత్సరంనర దాటుతున్నప్పటికీ ఇంకా గత ప్రభుత్వం పైన చెప్పి కాలయాపన చేయడం అనేది కరెక్ట్ కాదు తక్షణమే ఈ మహిళలకు 2500 నగదు ఏదైతే ఇస్తామన్నారో అదంతా కూడా ఇవ్వాలని ఫయాజ్ డిమాండ్ చేశారు. సిలిండర్ కరెంటు 100% అమలు చేయాలనీ, వారు ఇస్తామన్నట్టు అమలు చేస్తామన్నటువంటి ఆరు గ్యారెంటీలు అమలుకు ఆ రేవంత్ రెడ్డి సర్కారు కచ్చితం గా కృషి చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తూ ఉందని హయాజ్ అన్నారు. అలాగే ఆ 420 హామీలను కూడా ఒక్కొక్కటిగా అమలు చేయాలని వారికి మేము రిక్వెస్ట్ చేస్తున్నాం, తక్షణమే ఎన్నికలు నిర్వహించే ప్రక్రియ కూడా ప్రారంభించాలని గ్రామాల్లో ఇప్పటికే స్పెషల్ సెక్రటరీ లేక పరిపాలన స్పందించిపోయింది కాబట్టి ఈ రిజర్వేషన్లకు సంబంధించినటువంటి అంశాల పైన ప్రభుత్వం ఒక స్పష్టత తీసుకువచ్చి వీలైనంత త్వరగా ఎన్నికల ప్రారంభించాలని ఫయాజ్ డిమాండ్ చేశారు.

నిన్ననే హైకోర్టు కూడా గైడెన్స్ ఇచ్చినట్టు ఉంది స్థానిక సంస్థల ఎన్నికలలో తక్షణమే నిర్వహించాల్సింది బాధ్యత ఉంది, చాలా టైం అయింది కాబట్టి ఆ వైపుగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తూ డిమాండ్ చేస్తున్నాము అని ఫయాజ్ అన్నారు. మొలచింతపల్లి గ్రామం లో జిల్దారి తిప్ప నుంచి రావాల్సినటువంటి సాగునీరు దాదాపుగా ఒక దశాబ్దన్న కాలం నుంచి అంతకు ముందు నుంచి రంగదాసు గారి కాలం నుంచి అక్కడ ఉన్నటువంటి ఆ ప్రాంత రైతులు సాగు చేసే రైతులంతా కూడా చాలా పెద్ద ఎత్తున దానిపై ఆశలు పెట్టుకోవడం జరిగింది ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు వ్యవస్థ మారింది కానీ అక్కడున్నటువంటి ఆ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు అని, ప్రతిసారి వచ్చిన ప్రతి ఒక్కరూ దానిపైన ఏదో ఒక మాట చెప్పి కాలయాపన చేసి వాళ్ళ పదవి కాలం ముగించుకొని పోతున్నారు కానీ మొల చింతపల్లి పరిసరాల్లో ఉన్నటువంటి రైతులు ఉన్నటువంటి మొత్తం ఆయకట్టు రైతులందరి తీవ్ర నష్టమే జరుగుతున్నది అని , రాష్ట్ర ప్రభుత్వం ఒక యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోని జిల్దార్ చెరువుకు కృష్ణానది నీటిని తరలించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నదని పయాజ్ అన్నారు. ..కొల్లాపూర్ ప్రాంతం లో ఉన్నటువంటి నల్లమల్ల అడవిలో లభిస్తున్నటువంటి అమూల్యమైనటువంటి ఎదురు బొంగు సున్నపురాయి సిమెంట్ రాయి గ్రైనేడు అనేక ముడి సరుకులు మనకు ఇక్కడ పుష్కలంగా లభిస్తాయి ఆ ముడి సర్కుల ద్వారా ఈ ప్రాంతంలో పరిశ్రమల నిర్మించి ఆ పరిశ్రమల ద్వారా ఇక్కడ చదువుకున్న యువకులకు ఉపాధి కల్పించి ఉద్యోగాలు కల్పిస్తూ ఉద్యోగ ఉపాధిలకై హైదరాబాదు ఇతర నగరాల కెళ్ళి కూలినాలీ చేసుకునే బతుకు జీవులకు కొల్లాపూర్ లోనే ఉపాధి కల్పించాలని సిపిఐ నాయకులు ఫయాజ్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమాలన్నీ అమలు కావడానికి ప్రయత్నం చేస్తాం లో ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కుల లో భాగం గా కచ్చితంగా ఈ ప్రభుత్వం పైన నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిపిఐ సిద్ధంగా ఉందన్న విషయాన్ని ఫయాజ్ వ్యక్తం చేశారు.

ఈ సమావేశ కార్యక్రమం లో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి ఇంద్రమ్మ ,కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, కోడేరు మండల కార్యదర్శి కిరణ్ కుమార్, హైదరాబాద్ జిల్లా నాయకులు మామిడి చెట్ల వెంకటస్వామి, మండల నాయకులు యూసుఫ్, జంగం శివుడు, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
ఆదివారం 29 జూన్ 2025

# జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం

**నేటి సత్యం. శేరిలింగంపల్లి. జూన్ 28**దేశవ్యాప్తంగా జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈరోజు మియాపూర్ డివిజన్లో మున్సిపల్ కార్మికులను ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం మాట్లాడుతూ పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడం కోసం మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులను అణిచివేయడానికి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి పోరాట ఫలితంగా కార్మికులు సాధించుకున్న హక్కులన్నిటినీ కాలరాస్తూ లేబరు కోడ్లతో కార్మికులను అణిచివేసే ధోరణిలో ప్రభుత్వాలు ప్రయాణం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వకుండా వారిని వెట్టి చాకీర్ చేయిస్తూ భయభ్రాంతులకు కార్మికులను గురి చేస్తూ పనిచేస్తున్నారని అన్నారు దేశంలో ఉన్న కార్మిక లోకము తిరగబడితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండయని కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ అసంఘటిత కార్మికులను పర్మినెంట్ చేయకుండా తక్కువ వేతనానికి ఎక్కువ పని చేయిస్తూ కార్మికులను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు పోరాటాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల ద్వారా రద్దు చేయాలని చూస్తుందని ఆయన మండిపడ్డారు అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు సంవత్సరానికి వేతనముతో కూడిన 15 రోజుల సెలవు దినాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు పోరాట ఫలితమే సంవత్సరానికి




15 రోజులు వేతనంతో కూడిన దినాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు జిహెచ్ఎంసిలో 1578 మంది కార్మికులను చనిపోయిన వారి స్థానములో ఏజ్ అయిపోయిన వారి స్థానములో తీసుకోవడానికి ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు ఏది ఏమైనాప్పటికీ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన మున్సిపల్ కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కొమ్ము పరమేష్ మల్లయ్య

# సీజన్ వ్యాధులతో జర భద్రం..

**జిల్లా ఉపవైద్యాధికారి డా.విజయలక్ష్మి**

**సీజన్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం**

**హాజరైన మండల ప్రత్యేక అధికారి రామారావు..**

**పాల్గొన్న ఎంపీడీవో బన్సీలాల్**

నేటి సత్యం.షాద్నగర్ జూన్ 28 వర్షాకాలంలో వివిధ రూపాల్లో వచ్చే సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉపవైద్యాధికారి డా.విజయలక్ష్మి సూచించారు. మండల ప్రత్యేక అధికారి రామారావు ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సీజన్ వ్యాధుల నివారణ, వనమహోత్సవం, వ్యవసాయ శాఖ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గన్యా వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, కాబట్టి జనం తలనొప్పి, జ్వరం, ఒంటి నొప్పుల వంటివి ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ప్రత్యేక అధికారి రామారావు మాట్లాడుతూ సీజన్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ




గ్రామీణ ప్రాంతాలపై దృష్టి పెట్టాలన్నారు. గ్రామాలలో మురికి నీరు నిలవకుండా, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్య పారిశుభ్ర కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. ఎంపీడీవో బన్సీలాల్ మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులు దోమల నివారణలో కీలకపాత్ర పోషించాలన్నారు. దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు తెలియజేశారు. డాక్టర్ స్రవంతి, డాక్టర్ రాఘవేందర్, వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# సెకండ్ హ్యాండ్ కారు కొంటే ప్రమాదమా? సంచలన నివేదికలో

భారతదేశంలో సెకండ్ హ్యాడ్ కార్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంటుంది. ముఖ్యంగా కొత్తగా కారు నేర్చుకున్న వారు సెకండ్ హ్యాండ్ కార్లపై నేర్చుకుని కారు పూర్తిగా వచ్చాక కొత్త కారు కొందామని ఆలోచిస్తూ ఉంటారు. అలాగే రోజూ కార్ల ఫీచర్స్‌తో వస్తున్న మార్పులు కారణంగా ఉన్న కారును అమ్మేసి అప్‌గ్రేడెడ్ కారు కొనుగోలు చేసే వారి సంఖ్య పెరిగింది. అయితే సెకండ్ హ్యాండ్ కార్ల విషయంలో ఓ నివేదిక అందరినీ షేక్ చేస్తుందిపార్క్ ప్లస్ రీసెర్చ్ ల్యాబ్స్ అనే సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వే ప్రకారం భారతదేశంలో మొదటిసారి కారు కొనుగోలు చేసేవారి ఆలోచన మారిందని తేలింది. ముఖ్యంగా వారు సెకండ్ హ్యాండ్ కార్లకంటే కొత్త కార్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో దేశంలో సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ ఆకర్షణ కోల్పోతుందని నిపుణులు పేర్కొంటున్నారు. భారతదేశంలో మొదటిసారి కారు కొనుగోలు చేసేవారిలో 77 శాతం కొత్త కార్లను కొనుగోలు చేస్తుంది. ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ కార్ల విషయంలో ప్రీ-ఓన్డ్ కార్ వ్యవస్థలో లోతుగా పాతుకుపోయిన విశ్వాస సమస్యలను సూచిస్తుందని నివేదిక వెల్లడించింది. సర్వేలో పాల్గొన్న వారిలో 81 శాతం మంది సెకండ్ హ్యాండ్ కార్ల ధరలు అధికంగా ఉన్నాయని తెలిపారు.

అలాగే డెలాయిట్ నివేదిక ప్రకారం దాదాపు 90 శాతం సెకండ్ హ్యాండ్ కార్లు కేవలం రూ.10 లక్షల లోపు ధరల్లో ఉంటేనే కొనుగోలు చేస్తున్నారని తేలింది. ముఖ్యంగా కొత్త కార్ల విషయంలో సులభమైన ఫైనాన్సింగ్ ఎంపికల వల్ల చాలా మంది కొత్త కార్ల కొనుగోలుకే మొగ్గు చూపుతున్నారని నివేదికలో వెల్లడైంది.



ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేయాలని అనుకునే వారు సహచరుల హెచ్చరికలు, ప్రతికూల ఆన్‌లైన్ సమీక్షలు లేదా ప్రత్యక్ష నిరాశల కారణంగా తాము వెనక్కి తగ్గినట్లు 65 శాతం మంది చెప్పారు. దాదాపు 43 శాతం మంది చట్టపరమైన సమస్యలను ఉదహరించగా, 22 శాతం మంది ఆర్‌సీ బదిలీ జాప్యాలను ఎత్తి చూపారు. 11 శాతం మంది డిజిటల్ రివ్యూలు పేలవంగా ఉన్నాయని ఆరోపించారు.

అయితే సెకండ్ కొనుగోళ్లు అనేవి స్థానిక కార్ డీలర్ల వద్ద అధికంగానే ఉన్నాయని అది కూడా వారిపై ఉన్న విశ్వాసం నేపథ్యంలో అమ్మకాలు సాగుతున్నాయని నివేదికలో హైలేట్ చేశారు. దాదాపు 73 శాతం మంది స్థానిక అమ్మకందారుల వల్లే సెకండ్ హ్యాండ్ కార్లను కొనుగోలు చేసినట్లు వివరించారని నివేదికలో పేర్కొన్నారు. యూజ్‌డ్ కార్ల రంగంలో డాక్యుమెంటేషన్ వివాదాలు, అసంపూర్ణ యాజమాన్య బదిలీలు, మోసపూరిత జాబితాలు కొనసాగుతున్నాయి. కొనుగోలుదారులు మెరుగైన నియంత్రణ, మరింత పారదర్శక ప్రక్రియలతో పాటు సున్నితమైన, సురక్షితమైన లావాదేవీలకు హామీ ఇచ్చే వ్యవస్థ కోసం డిమాండ్ చేస్తున్నారు.

# దేశంలో పరుగులు పెట్టనున్న కొత్త ఎలక్ట్రిక్ కార్లు.. క్విడ్

మన దేశంలో కార్ల వినియోగం ప్రతి ఏటా క్రమంగా పెరుగుతోంది. సంపన్నులతో పాటు ఎగువ మధ్యతరగతి కుటుంబాలు సైతం వీటిని కొనుగోలు చేస్తున్నాయి. ముఖ్యంగా ఎంట్రీ లెవెల్ కార్లకు ఆదరణ బాగున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. అన్ని కార్ల తయారీ కంపెనీలు తమ మార్కెట్ ను విస్తరించేందుకు చర్యలు ప్రారంభించాయి. దేశ ప్రజల అవసరాలు, ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా మోడళ్లను విడుదల చేస్తున్నాయి.తీఅఅబ
రాతీఅఅబ ఎ ఖజూఙవస శీఅ: జీబఅ 28, 2025 ఎ 3:45ౌవీ %ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహహనాల వాడకం విపరీతంగా పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రముఖ కార్ల కంపెనీ రెనాల్ట్ త్వరలో క్విడ్ ఈవీ పేరుతో ఎంట్రీ లెవెల్ ఎలక్ట్రిక్ కారును మన దేశంలో విడుదల చేయనుంది. దాని ప్రత్యేకతలు, ఇతర విషయాలు తెలుసుకుందాం. రెనాల్ట్ కంపెనీ తన చిన్న కారు క్విడ్ ఎలక్ట్రిక్ వెర్షన్ ను త్వరలో మార్కెట్ లోకి తీసుకు రానుంది. దీన్ని గురించి పూర్తిస్తాయి సమాచారం లేనప్పటికీ పరీక్షల సమయంలో అనేక సార్లు కనిపించింది. తమిళనాడులో కనిపించిన ఈ కారుకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ ప్లేటు ఏర్పాటు చేశారు. మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం.. రెనాల్ట్ విడుదల చేసిన స్ప్రింగ్ ఈవీ మాదిరిగానే కొత్త క్విడ్ ఈవీ ఉండే అవకాశం కనిపిస్తుంది. ఈ రెండు స్వల్ప తేడాతో ఒకే మాదిరిగా ఉంటాయి. స్పింగ్ ఈవీలో 26.8 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. పూర్తిస్థాయి సింగిల్ చార్జింగ్ తో సుమారు 220 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. ముఖ్యంగా నగరాల్లో డ్రైవింగ్ కు అనుకూలంగా రూపొందించారు. క్విడ్ ఈవీ ఫీచర్లు కూడా అలాగే ఉంటాయని భావిస్తున్నారు.స్ప్రింగ్ ఈవీలో ఏడు అంగుళాల ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, పది అంగుళాల ఫ్లోటింగ్ టచ్




స్క్రీన్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. కొత్త క్విడ్ ఈవీలో కూడా ఇదే స్పెసిఫికేషన్లు ఉండే అవకాశం ఉంది. వీటితో పాటు వెహికల్ టు లోడ్, వెహికల్ టు చార్జింగ్ తదితర హైటెక్ ఫీచర్లు ఉంటాయని వార్తలు వస్తున్నాయి. మన దేశ మార్కెట్ లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకునే చర్యల్లో భాగంగా రెనాల్ట్ తన కొత్త క్విడ్ ఈవీని విడుదల చేస్తుందని సమాచారం. ఇప్పటికే మార్కెట్ లో ఉన్న టాటా టియాగో, ఎంజీ కామెట్ ఈవీలకు ఈ కొత్త కారు గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్నారు.రెనాల్ట్ కంపెనీ 2026లో కొత్త కార్లను మార్కెట్ లోకి విడుదల చేసేందుకు సన్నాహాలు ప్రారంభించింది. కొత్త డస్టర్, బోరియల్ కార్లను ఆవిష్కరించనుంది. ఆ తర్వాత హైబ్రిడ్ వెర్షన్లు కూడా అందుబాటులోకి వస్తాయి. అదే సమయంలో క్విట్ ఈవీ కూడా మార్కెట్ లో సందడి చేయనుంది. పరీక్షల సమయంలో కనిపించిన ఈ మోడల్ గురించి పెద్దగా సమాచారం రాలేదు. అయితే కారు చాలా కొత్తదనంతో ఆకట్టుకుంది. గత పెట్రోలు వెర్షన్ కంటే పూర్తి భిన్నంగా మార్కెట్ లోకి తీసుకువస్తున్నట్టు సమాచారం. విండ్ షీల్డ్ వాషర్, వైపర్, షార్క్ ఫిన్ యాంటెన్నా, పార్కింగ్ సెన్సార్ వెనుక భాగంలో అమర్చారు. ఈ కొత్త ఈవీ ఏడాది చివరిలో లేదా 2026లో విడుదలయ్యే అవక్షాశాలు కనిపిస్తున్నాయి.

## బీడీల్ కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలించిన: కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్: జూన్ 28(నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న)** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఏ ఈ హేము నాయక్ తో కలసి డివిజన్లోని బీడీల్ కాలనీ లో జరుగుతున్న పార్క్ మరియు సీసీ రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించడం కార్పొరేటర్ కి తెలపడంతో వారు వెంటనే అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని వారు %ూజు% కి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మాధవరెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు విజయబాబు, జనార్దన్ రెడ్డి, నాగేశ్వరరావు, శేఖర్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతి రెసిడెన్సీలో ట్రంక్ లైన్ పనులను పర్యవేక్షించిన: జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.




**మన్సూరాబాద్: జూన్ 28(నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న)** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని దాదాపు 20 కాలనీలకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ శాశ్వత పరిష్కారంగా సి ఎస్ ఆర్ కాలనీ నుండి మొదలయ్యి ప్రస్తుతం స్వాతి రెసిడెన్సిలో జరుగుతున్న ట్రంక్ లైన్ పనులను హెచ్ఎండబ్ల్యూఎస్%డ% ఎస్ బి అధికారులతో,వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్శిలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... రెండు వారాల క్రితం పనులు మధ్యలో ఆపడంతో జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఐఏఎస్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే పనులు ప్రారంభించాలని జిఎం కి తెలియజేసి కొంత దూరం వరకు ఒక కాంట్రాక్టర్ మరికొంత దూరం వరకు ఇంకో కాంట్రాక్టర్కు పనులు అప్పజెప్పి తగినంత నిధులను మంజూరు చేయాలని తొందరగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశాన్ని ఇచ్చి మళ్లీ పనులను ప్రారంభించే పూర్తిచేసే దిశగా ముందుకు తీసుకెళుతున్నందుకు క ఎండి అశోక్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. డ్రైనేజ్ ట్రంక్ లైన్ పనులు మొదలైనప్పటి నుండి ప్రతిసారి మధ్యలో ఆగిపోతున్న పనులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి మళ్లీ పనులను ప్రారంభించే దిశగా నా వంతు బాధ్యతగా ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చుకునేందుకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీవాసులు రామారావు,ప్రమోద్ రెడ్డి,సత్యం, సోమనాథ్,నవీన్ రావు,%%.శ్రీనివాస రెడ్డి, మహేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి మరయు బీజేపీ నాయకులు నక్క రాజేష్ గౌడ్, వెంకట్ రమణ గౌడ్,ప్రవీణ్ గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి,కడారి యాదగిరి యాదవ్,రమేష్ చారి,గుండు యాదగిరి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన జిల్లా సెక్రటరీ గా కొమిరె ఉపేందర్



మాదిగ నేటి సత్యం జూన్ 28 మండల ప్రతినిధి కొమిరే యాకయ్య.ఈరోజు మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నాయకుల మాట్లాడుతూ నూతన ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రటరీగా కొమిరే ఉపేందర్ మాదిగను ఎన్నుకోవడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ. జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్.. జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి.. నర్సింహులపేట మండల అధ్యక్షుడు మందుల పరిశురాములు, నర్సింహులపేట ఉపాధ్యక్షుడు దూరు రమేష్.. ఇతర జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు...

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
ఆదివారం 29 జూన్ 2025

# అప్పారెల్ పార్కు.. ఆమె మార్కు





ఒక సంస్థ ఆమె జీవితాన్ని మార్చేసింది. ఎనిమిది గంటల పనిదినాన్ని, స్థిరమైన ఆదాయాన్ని సమకూర్చింది. ఆమె ఆ సంస్థ ఉత్పత్తులకు నాణ్యతను జోడించింది. అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లింది. మహిళా సిబ్బందే మానవ వనరులుగా.. సిరిసిల్ల అప్పారెల్ పార్కులో..

ఒక సంస్థ ఆమె జీవితాన్ని మార్చేసింది. ఎనిమిది గంటల పనిదినాన్ని, స్థిరమైన ఆదాయాన్ని సమకూర్చింది. ఆమె ఆ సంస్థ ఉత్పత్తులకు నాణ్యతను జోడించింది. అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లింది. మహిళా సిబ్బందే మానవ వనరులుగా.. సిరిసిల్ల అప్పారెల్ పార్కులో.. గోకుల్‌దాస్ గ్రూప్‌కు చెందిన గ్రీన్ నీడిల్ యూనిట్ గెలుపు కథ ఇది. వేయిమంది మగువల సమష్టి విజయగాథ ఇది.అంత శ్రమలోనూ మొహాల మీద చిరునవ్వు. ఎంత ఒత్తిడినైనా భరించగలిగే మనోబలం. ఒకరా ఇద్దరా.. వేయిమంది. కారా?నా వాళ్లకు జీతం మాత్రమే ఇస్తున్నది. వాళ్లు మాత్రం శ్రమతత్వంతో కారా?నాకు జీవితం ఇచ్చారు. అనతికాలంలోనే.. అమెరికా విపణి వరకూ తీసుకెళ్లారు. నూలుదారాలతో సుతిమెత్తని లోదుస్తులు తయారుచేస్తున్న ఆ జీవితాల వెనుక.. గతంలో కష్టాలు ఉండేవి. రెక్కలు ముక్కలు చేసి బీడీలు చుట్టినా కడుపు నిండని దైన్యం. నిత్యం పొగాకు మధ్యే గడపడం వల్ల రోగాల భారం. పొగచూరిన ఆ బతుకులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ చొరవతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రూ. 170 కోట్లతో ఏర్పాటు చేసిన అప్పారెల్ పార్కులో.. గార్మెంట్ పరిశ్రమలు పెట్టుబడులు పెట్టాయి. గోకుల్‌దాస్ కంపెనీకి చెందిన గ్రీన్ నీడిల్ యూనిట్ సుమారు వెయ్యి మంది మహిళలకు ఉపాధి కల్పించింది. ఎనిమిది గంటల పనిదినంతో వాళ్లంతా నెలనెలా రూ. 7,500 వేతనం పొందుతున్నారు. అలా జిల్లాలోని 13 మండలాల మహిళలకు చేతినిండా పని దొరుకుతున్నది. ఇక్కడి మహిళలు తయారు చేసిన లోదుస్తులను గ్రీన్ నీడిల్ సంస్థ వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నది. తాజాగా, అమెరికాకు పంపారు కూడా! ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ మహిళల నైపుణ్యాన్ని అభినందించారు. ఆరోగ్యవంతమైన పనివాతావరణం, సకల సదుపాయాలు, ఉద్యోగ భద్రత, స్థిరమైన ఆదాయం, నలుగురిలో గౌరవం, రవాణా సౌకర్యం.. ఇంతకుమించి ఎవరైనా ఏం కోరుకుంటారు? టెక్స్‌ఫోర్ట్ ఇండియా అనే సంస్థ కూడా అప్పారెల్ పార్క్ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించనుంది. భవన నిర్మాణ పనులు తుది దశకు వచ్చాయి. రానున్న కొద్ది నెలల్లో మరో రెండువేల మంది మహిళలు ఆర్థిక సాధికారత సాధించనున్నారు.

### మారిన జీవితాలు

'ఇంటర్ వరకు చదువుకున్నా. చిన్నప్పటి నుంచీ బీడీలు చుట్టాను. నెలకు రెండువేలు సంపాదించినా గగనమే. మా ఆయన పవన్ బంగారం పనిచేస్తారు. అయిదేండ్ల నుంచీ బీడీల పని అంతంత మాత్రమే ఉంది. కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. ఏడాది క్రితం గ్రీన్ నీడిల్ సంస్థలో చేరాను. నెలనెలా ఠంచనుగా జీతం వస్తుంది' అంటున్నది కిరణ్మయి. 'మాది నేతకుటుంబం. నా భర్త వేణు సాంచాల పని చేస్తుండే. ఏడాది కింద ఆరోగ్యం బాగా లేక చనిపోయిండు. ఇద్దరు కూతుళ్లున్నారు. నాకు బీడీల పని తప్ప ఇంకోటి రాదు. ఆ కంపెనీ కూడా సరిగా నడుస్తలేదు. ఏడాదిన్నర కింద మా గల్లీకొచ్చిన కేటీఆర్‌ను మహిళలమంతా కలిసి ఏదన్న పని ఇప్పియ్యమన్నం. ఒకరు, ఇద్దరు కాదు. పదివేల మందికి ఉపాధి కల్పిస్తాననన్నడు. అన్నట్లే అప్పారెల్ పార్కులో మిషన్ కుట్టే పని కల్పించిండు. వచ్చిన జీతంతో ఇద్దరు బిడ్డలను చదివిస్తున్న' అంటూ తన జీవితంలో వచ్చిన మార్పును వివరించింది జడల పద్మ. నిజమే, సిరిసిల్ల మహిళలు పిల్లల చదువులకు పెద్దపీట వేస్తున్నారు. సంపాదనలో కొంత భాగం అందుకే కేటాయిస్తున్నారు. ఎందుకంటే, వాళ్లలో చాలామంది చదువులు పేదరికం కారణంగా పదో తరగతి దగ్గరే ఆగిపోయాయి. తమ పిల్లలైనా పెద్ద చదువులు చదవాలని వాళ్ల ఆశ. ఆ కలలను గ్రీన్ నీడిల్ కొలువు నిజం చేస్తున్నది. మునుపటితో పోలిస్తే మహిళల ఆరోగ్యమూ మెరుగుపడింది. సమయానికి తింటున్నారు. సంపాదన పెరిగింది కాబట్టి పోషకాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

అందులోనూ దాదాపుగా అందరివీ పొగచూరిన జీవితాలే. బీడీ పరిశ్రమలో పనిచేయడం అంటే.. ఊపిరితిత్తులను కష్టపెట్టడమే. పొగతాగడంలోని దుష్ప్రభావాలన్నీ ఉంటాయి. 'మాది మహారాష్ట్ర. నన్ను ఇక్కడికి ఇచ్చింద్రు. సిరిసిల్లకు వచ్చినంకే బీడీలు సుట్టినా. తంబాకు వాసన పడక పోయేది. తలనొప్పి వచ్చేది. ఏడాది కింద టెక్స్‌టైల్ పార్కులో కుట్టు ట్రైనింగ్‌కు పోయిన. కంపెనీలో పని దొరికింది. మా ఆయన సాంచాలపై బతుకమ్మ చీరలు నేస్తుండు. నెలకు రూ. 15 నుంచి రూ. 20 వేల కూలీ వస్తుంది. నాకు రూ. 7500ల జీతం వస్తుంది. మంత్రి కేటీఆర్ దయవల్ల ఇద్దరం కలిసి సంపాదిస్తున్నం.

బీడీల పనికి దూరమైనంక నా ఆరోగ్యం మంచిగుంది' అని సంతోషంగా చెబుతుంది ఆడెపు ఉమారాణి. నేర్పించేవాళ్లు ఉండాలేకానీ.. ముదితల్ నేర్వగరాని విద్యల్లేవు. బీడీలు చుట్టిన చేతులే ఇప్పుడు.. కుట్టు మిషన్‌ల మీద అద్భుతాలు చేస్తున్నాయి. రెండేండ్ల క్రితం వరకూ బానోతు సుజాత అందరిలాంటి మహిళే. కుట్టు శిక్షణ ఆమెలోని నిపుణురాలిని ప్రపంచానికి పరిచయం చేసింది. ఇప్పుడు, ఆమె కత్తెర పట్టుకుంటే.. కటింగ్ పక్కాగా జరిగిపోవాల్సిందే. తేడా రాదు. లోపం ఉండదు. టెక్స్‌టైల్ పార్క్‌లోని ఒక్కో మహిళ జీవితమూ ఓ గెలుపు కథే.

# అతివలను మంత్రముగ్ధుల్ని చేస్తున్న రెయిన్ బో జువెలరీ..








చిరుజల్లులు కురిసేవేళ.. హరివిల్లులు విరిసేవేళ..అందమంతా ఆమె కళ్లలోనే ఉందేమో అనిపించేంత ఆశ్చర్యం. తనకే సొంతమనుకున్న ఇంద్రధనుస్సు రంగులన్నిటినీ ఆకాశం ఆచ్ఛాదనగా వేసుకుందేమో అనుకునేంత సంభ్రమం. అందుకే హరివిల్లు నగజల్లులు ఆమెపై కురిసేలా ఎన్నో సోయగాలు ముస్తాబవుతున్నాయి. 'రెయిన్ బో జువెలరీ' చినుకు తడికి చిగురు తొడుగుతున్నది.ఆకాశంలో అగుపించే సప్తవర్ణాలూ సంక్రాంతి ముగ్గును తలపిస్తాయి. సౌందర్యానికి సరిలేని చిరునామాగా అనిపిస్తాయి. వృత్తలేఖినితో గీయకపోయినా ఆ కోణంలో అణువంత కూడా అపభ్రంశం ఉండదు. ఒక్కో ప్రఖ్యాత చిత్రకారుడూ తన ప్రతిభను చూపుతూ గీసినట్టు ప్రతిసారీ ఆ రంగుల మేళవింపులో వినూత్నతే. అందుకే ఆ అందం ఆభరణానికి అచ్చమైన జోడీ అయింది. హరివిల్లు నగలు అతివకు చేరువయ్యాయి. ఇంద్రధనుస్సు ఆభరణాలు మగువ హృదిని మృదువుగా ముద్దాడాయి.ఆమె కోసం మలిచే ఆ సొమ్ముల్లో చెవి లోలాకులు, చేతి గొలుసులు చక్కనైన వన్నెల్లో, మరెన్నో నగిషీల్లో మెరిసిపోతున్నాయి. మెడలో నగగా వేలాడే ఇంద్రధనుస్సుకు ఎనామిల్ సోకులూ, రాళ్ల సొంపులూ తోడవుతున్నాయి. అందమైన హస్తాలకు అంగుళీకమైన హరివిల్లు కొండను అద్దంలో చూసిన అనుభూతిని కలిగిస్తుంది. పచ్చ బంగారమైనా, కాకి బంగారంతో తయారైనా కాంతకు కాంతులద్దడమే ఈ విల్లు విరిసిన బాణపు లక్ష్యం. అది చేరిందీ లేనిదీ అలంకరించుకుంటేనే అర్థమవుతుంది మరి!

# ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులు కుబేరుల పిల్లలకేనా?..









ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులు కుబేరుల పిల్లలే చేయాలా? లేదు. నిఫ్ట్‌ను తలపించే సంస్థలు రాజధానిలోనే ఉండాలా? కానే కాదు. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లిలోని ఫైన్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు తమదైన కళా ప్రతిభతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. అంతర్జాతీయ పత్రికలకు ముఖచిత్రాలు ఇస్తున్నారు. జాతీయ వేదికల మీద సత్తా చాటుతున్నారు.సంప్రదాయ చదువులు విద్యార్థులను పరాధీనులను చేస్తున్నాయి. గుమస్తా కొలువులకు మాత్రమే పనికొచ్చేలా తీర్చిదిద్దుతున్నాయి. కాబట్టే, తెలంగాణ సర్కారు.. సృజనాత్మక విద్యకు పెద్దపీట వేస్తున్నది. అందుకు నిలువెత్తు సాక్ష్యం.. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లిలోని.. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటైన ఫైన్ ఆర్ట్స్ అకాడమీ. ఇక్కడ 150 మంది విద్యార్థినులు తమకు ఆసక్తి, అభిరుచి ఉన్న రంగంలో శిక్షణ పొందుతున్నారు. ఫ్యాషన్ డిజైనింగ్,ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, ఇంటీరియర్ డెకరేషన్, ఫొటోగ్రఫీ, డిజిటల్ ఇమేజింగ్.. దేనికదే ప్రత్యేకం. ఒక్కో విద్యార్థి మీదా రూ.15 లక్షలు నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చు చేస్తున్నది సర్కారు. అత్యా ధునిక ల్యాబొరేటరీ సిద్ధం చేశారు. ఎగ్జిబిషన్‌లు, పోటీలకు వెళ్లాలనుకునేవారికి సకల వసతులూ కల్పిస్తారు. ఆ సృజనాలయం సానబట్టిన ఆణిముత్యమే గుగులోతు మమత.సిరిసిల్ల ఫైన్ ఆర్ట్స్ అకాడమీలో ఫొటోగ్రఫీ కోర్సు చేస్తున్న మమతకు ఈ మధ్యే అంతర్జాతీయ గుర్తింపు లభించింది. తను తీసిన ఓ గిరిజన మహిళ ఫొటోను ఫ్యాషన్ మ్యాగజైన్ 'వోగ్ ఇటాలియా' ముఖచిత్రంగా ప్రచురించింది. మంత్రి కేటీఆర్ ఆ కవర్ పేజీని ట్విట్టర్‌లో పోస్ట్ చేసి మరీ ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందించారు. కామారెడ్డి జిల్లా, మాచారెడ్డి మండలం, బంజెపల్లి మమత సొంతూరు. తనకు బాల్యం నుంచీ ఫొటోగ్రఫీ అంటే ఇష్టం. ఫైన్ ఆర్ట్స్ అకాడమీలో చేరతానంటే.. మొదట అమ్మ బుజ్జి వద్దన్నది. నాన్న కీమ నాయక్ మాత్రం ప్రోత్సహించారు. దీంతో తల్లి కూడా కాదనలేకపోయింది. చదువులో భాగంగా ఫొటోగ్రఫీ అధ్యాపకుడు రఘు థామస్ ఓ అసైన్‌మెంట్ ఇచ్చారు. సొంతూరి ఆత్మను ఆవిష్కరించే ఛాయాచిత్రాలు తీసుకురమ్మని సూచించారు.ఆ ప్రాజెక్ట్‌లో భాగంగా తన నాయనమ్మ ఫొటోలనూ తీసింది మమత. ఫొటో కోసం ఎంచుకున్న కోణం, చీకటి వెలుగులు, నేపథ్యం.. రఘు థామస్‌కు ఎంతో నచ్చాయి. తనే చొరవ తీసుకుని అంతర్జాతీయ ఫ్యాషన్ మ్యాగజైన్‌కు పంపారు. వెంటనే అది ప్రచురితం కావడంతో మమత ఆనందానికి అవధులు లేకుండా పోయింది. "నేను మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్నప్పుడు.. నాన్న కళ్లలో ఆనందం చూశాను. నన్ను ఎగతాళి చేసినవారికి చెంప ఛెళ్లు మనిపించే సమాధానం ఇవ్వగలిగాను. భవిష్యత్తులో ఫ్యాషన్ ఫొటోగ్రాఫర్‌గా పేరు తెచ్చుకోవాలని నా కోరిక. పోర్ట్రెయిట్ ఫొటోగ్రఫీ మీదా ఆసక్తి ఉంది. తల్లిదండ్రులు, గురువు రఘుథామస్, ప్రిన్సిపల్ రజని, ఇతర అధ్యాపకులకు కృతజ్ఞతలు" అంటున్నది మమత.

### ఆణిముత్యాలు అనేకం

ఈ ఆవరణలో క్లిక్ క్లిక్ పాఠాలు నేర్చుకున్న సిద్దం మౌనిక అరకులో జరిగిన జాతీయస్థాయి ఫొటోగ్రఫీ వర్క్‌షాప్‌లో పాల్గొన్నది. ల్యాండ్ స్కేప్ విభాగంలో బంగారు పతకం సాధించింది. ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ మండలం, కన్నాపూర్ తన స్వగ్రామం. ఇక్కడి విద్యార్థులు అనిత, శ్రుతి ముంబైలో జరిగిన జాతీయ స్థాయి ఇంటీరియర్ డెకరేషన్ సదస్సులో పాల్గొన్నారు. ఇద్దరి స్కెచింగ్‌లకూ ప్రశంసలు వచ్చాయి. అకాడమీ విద్యార్థుల ప్రతిభను గుర్తించిన కలెక్టర్ వేములవాడలో ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయం ఇంటీరియర్ డెకరేషన్ బాధ్యతలు అప్పగించారు. ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులైతే.. తమ డ్రెస్‌లు తామే డిజైన్ చేసుకుని.. హ్యామ్స్‌టెక్ విశ్వవిద్యాలయంలో క్యాట్‌వాక్ చేశారు. రేపటి ఫ్యాషన్ ప్రపంచాన్ని ఏలేది వీళ్లే. ఫొటోగ్రఫీ ముఖచిత్రాన్ని మార్చేది వీళ్లే. పికాసోలకు సవాలు విసిరేదీ వీళ్లే.

### సర్కారు ప్రోత్సాహం

ఫ్యాషన్ డిజైనింగ్, ఇంటీరియర్ డిజైనింగ్.. అన్నిటిలోనూ మా విద్యార్థులు ఆణిముత్యాలే. ఏ వర్క్‌షాప్‌కు వెళ్లినా తమదైన ముద్ర వేస్తున్నారు. ఏ పోటీలో పాల్గొన్నా ఏదో ఒక బహుమతితో తిరిగొస్తున్నారు. ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తున్నది.

# సూది గుచ్చకుండానే వైద్య పరీక్షలు..



వినూత్న ఆవిష్కరణ చేసిన గుంటూరు అమ్మాయి రోగం భయంకరమైంది. వైద్యం ఖరీదైంది. రోగ నిర్ధారణ పరీక్షలు ఇబ్బందికరమైనవి. అసలు రోగమే రాకుండా, దవాఖానలో కాలుపెట్టాల్సిన అవసరమే లేకుండా హాయిగా బతకాలంటే ఒకటే మార్గం. తరచూ రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం. సూది గుచ్చకుండానే వైద్య పరీక్షలు.. వినూత్న ఆవిష్కరణ చేసిన గుంటూరు అమ్మాయిరోగం భయంకరమైంది. వైద్యం ఖరీదైంది. రోగ నిర్ధారణ పరీక్షలు ఇబ్బందికరమైనవి. అసలు రోగమే రాకుండా, దవాఖానలో కాలుపెట్టాల్సిన అవసరమే లేకుండా హాయిగా బతకాలంటే ఒకటే మార్గం. తరచూ రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం. ఆ ప్రయత్నంలో ఆర్క రీసెర్చ్ సంస్థ వ్యవస్థాపకురాలు గాయత్రి తిరుగులేని ఆవిష్కరణలు చేశారు.

%కొన్నిసార్లు గాయాలు స్ఫూర్తినిస్తాయి.

చేదు అనుభవాలు దిశానిర్దేశం చేస్తాయి. గాయత్రి ఇంట్లో మెడిసిన్ చదివిన వారు ఉన్నారు. కానీ, ఎవరూ ఆమె తండ్రి అనారోగ్యాన్ని తొలిదశలో గుర్తించలేకపోయారు. ఆయన మరణాన్ని ఆపలేకపోయారు. శాశ్వతంగా దూరమైపోయిన నాన్న జ్ఞాపకాలే.. ఆమెను కొత్త ప్రపంచం వైపు అడుగులు వేయించాయి. తనకు సంబంధం లేని రంగంవైపు పరుగులు పెట్టించాయి. రోగం వచ్చాక వైద్యం చేయడం కంటే.. రాకుండా జాగ్రత్త పడటంతోపాటు, రాబోయే ప్రమాదాన్ని ముందుగా గుర్తించే విప్లవాత్మక సాంకేతికతను రూపొందించే దిశగా ప్రోత్సహించాయి.

ఓ సర్జన్ సాయంతో తన డేటా అనలిస్ట్ అనుభవాన్ని జోడించి సూది గుచ్చకుండానే డయాబెటిస్, గుండె వ్యాధుల తీవ్రతను పసిగట్టే టెక్నాలజీని ఆవిష్కరించారు గాయత్రి.కంపెనీని స్థాపించిన నాలుగేండ్లలోనే ముంబై, బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు వ్యాపారాన్ని విస్తరించారు. ఇప్పటివరకు పన్నెండు వేల మందిని పరీక్షించారు. భవిష్యత్తులో రాబోయే టైప్-2 డయాబెటిస్, హృద్రోగాలకు సంబంధించి.. 90 శాతం కచ్చితమైన అంచనాతో హెల్త్ ప్రొఫైల్ అందిస్తూ హెల్త్ కేర్ రంగం మీద తనదైన ముద్ర వేస్తున్నారు.. ఆర్క రీసెర్చ్ సంస్థ వ్యవస్థాపకురాలు గాయత్రి. ఆ జ్ఞాపకాలను, అనుభవాలు ఆమె పంచుకుంటున్నారిలా.. "గుంటూరు స్వస్థలమే అయినా.. హైదరాబాద్, బెంగళూరుతో ఎంతో అనుబంధం ఉంది. అమ్మ నిర్మల, నాన్న బ్రహ్మాచారి.. ఇద్దరూ ఉపాధ్యాయులే. ఇంజినీరింగ్ తర్వాత అమెరికాలో ఎంబీఏ చేశాను. ఆ తర్వాత కొన్ని బహుళజాతి సంస్థలకు డేటా అనలిస్ట్‌గా వ్యవహరించాను. ఇండియాకు తిరిగొచ్చాక డిజిటెంట్ కన్సల్టెన్సీ ప్రారంభించాను. సరిగ్గా అప్పుడే.. అప్పటికే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న నాన్న బ్రెయిన్ స్ట్రోక్‌తో దూరమయ్యారు. ఆ కుదుపు నన్ను హెల్త్ కేర్ రంగం వైపు అడుగులు వేసేలా చేసింది. ఆర్క రీసెర్చ్ సెంటర్ ప్రారంభానికి నాంది పలికింది.

### రోగాల తీవ్రతను పసిగట్టేలా..

డయాబెటిస్, గుండె వ్యాధులు చాపకింద నీరులా విస్తరిస్తాయి. ప్రాణాలను కబళిస్తాయి. అలాంటి రుగ్మతలను గుర్తించాలంటే ప్రీ-డయాగ్నొసిస్ అవసరం. భవిష్యత్తులో రాబోయే రోగాలను ముందుగానే పసిగట్టే మార్గాలను వెతుకుతున్న తరుణంలో.. బయో మెడికల్ ఇంజినీరింగ్ నిపుణులు జయంతి రాసిన ఓ ఆర్టికల్ నా ఆశలకు ఊపిరి పోసింది. తక్షణమే ఆమెను సంప్రదించాను. సానుకూలంగా స్పందించారు. ఆలోచనలను పంచుకున్నారు. తనవంతు సహకారం అందించారు. డేటా అనాలసిస్‌లో నా అనుభవాన్ని జోడించి.. ఏఐ (కృత్రిమ మేధ) సైంటిస్ట్ సమీర్‌తోపాటు కొందరు మిత్రులతో కలిసి ఇంటెలిజెంట్ హెల్త్ రిస్క్ అసెస్‌మెంట్ సాఫ్ట్‌వేర్ రూపొందించాను. దీన్ని థర్మల్ కెమెరాలో ఇన్‌స్టాల్ చేసి ప్రాథమికంగా 250 మందిపై ప్రయోగం చేశాం. వాళ్లకు రక్త, అల్ట్రా సౌండ్ పరీక్షలు కూడా చేయించాం. ఆ గణాంకాలతో పోల్చినప్పుడు, 95 శాతం కచ్చితమైన ఫలితాలు వచ్చాయి. దీంతో మా ఆవిష్కరణ మీద మాకు నమ్మకం కలిగింది. జనంలోకి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాం.

### సూది గుచ్చకుండానే

చాలామంది మెడికల్ టెస్టులు అంటే రక్తం తీయడం, ఎక్స్‌రే తీసుకోవడం మాత్రమే అనుకుంటారు. దీంతో భయపడిపోతారు. మా టెక్నాలజీతో సూది గుచ్చకుండానే వైద్య పరీక్షలు చేయవచ్చు. సెకనుకు 30-35 చొప్పున, నిమిషానికి 1800-2000 ఫొటోలను తీయగల టెక్నాలజీతో.. మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే నరాలు, వాటిలో రక్తప్రసరణ వేగం, థర్మల్ స్క్రీనింగ్‌లో వచ్చే సిగ్నల్స్ ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కనిపెట్టగలం. ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో హెల్త్ రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్‌ను నేరుగా మొబైల్ లేదా ఈమెయిల్‌కు అందిం చవచ్చు. అతి తక్కువ సమయంలో, అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ మందిని పరీక్షించే అవకాశం ఉందిక్కడ. ఐఎస్ఓ ఆడిట్, క్లినికల్ ట్రయల్స్, పేటెంట్స్ వచ్చిన తర్వాతే మా వ్యాపారం మొదలైంది. హైదరాబాద్‌లోని కిమ్స్, ముంబైలోని కింగ్ జార్జ్ హాస్పిటల్స్‌కు కూడా ప్రీ డయాగ్నొసిస్ సేవలను అందిస్తున్నాం. ఇప్పటివరకు 12 వేలకు పైగా టెస్టులు చేసి నాణ్యమైన ఫలితాలను అందించాం. ఈ ఏడాది డిసెంబర్ నాటికి లక్ష మందికి ప్రీ డయాగ్నొసిస్ పరీక్షలు నిర్వహించాలనే లక్ష్యంతో ఆర్క విస్తరణ ప్రణాళికలు రూపొందించాం. రూ. 150-350 ఖర్చుతో కంప్లీట్ డయాబెటిస్, కొలెస్ట్రాల్, హైపర్ టెన్షన్, గుండె సంబంధిత వ్యాధుల గుట్టు తేల్చుకోవచ్చు. అది కూడా శరీరానికి ఎలాంటి గాయం చేయకుండానే ఫలితాలు తెలుసుకోవచ్చు. భవిష్యత్తులో ఇంటెలిజెంట్ హెల్త్ రిస్క్ అసెస్‌మెంట్‌కు మరింత ఆదరణ, డిమాండ్ పెరుగుతుందని మా నమ్మకం"

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం



# నలుగురు రాకుమారులు

**కాశీమజిలీ కథలను 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షితులు 12 భాగాలుగా రచించారు. ఈ కథల్లో జానపదాలు, చారిత్రక కల్పనలు, పౌరాణిక అనుసరణలు కూడా ఉన్నాయి. ఇవన్నీ ఆబాలగోపాలాన్ని అలరించాయి. సినిమాలుగానూ వచ్చాయి.మీరు చదువుతున్న కథ.. కాశీమజిలీల్లోని 3వ భాగంలోనిది. సింధుబా నగరాన్ని వీరప్రతాపుడు పాలిస్తున్నాడు. ఆయనకు నలుగురు భార్యలు. పెళ్లిమీద పెళ్లి చేసుకున్నా సంతానం మాత్రం కలగలేదు. వీరప్రతాపుడు తన భార్యలను సమానంగా ప్రేమిస్తూ, సంతానం కలిగే శుభసమయం కోసం ఎదురు చూస్తున్నాడు. అలాంటి సమయంలో ఆ రాజ్యానికి మంత్రసిద్ధుడైన ఒక యోగి వచ్చాడు. రాజుచేత పాయసంతో హోమం చేయించాడు. మిగిలిన పాయసాన్ని రాణులతో కలిసి భుజించమని రాజుకు చెప్పాడు. దక్షిణ నాయకుడు కావడం వల్ల వీరప్రతాపుడు ఆ పాయసాన్ని నలుగురు భార్యలకూ సమానంగా పంచిపెట్టాడు.**

ఆ పాయస ప్రభావంతో నలుగురు భార్యలూ ఒకేసారి గర్భవతులయ్యారు. పదోమాసంలో ఒక్కరోజునే నలుగురు కుమారులను కన్నారు. వీరప్రతాపుడు నలుగురు కుమారులకూ 'విజయ భాను రామ చంద్రు'లని పేర్లు పెట్టాడు. నలుగురూ శుక్లపక్ష చంద్రుడిలా దినదినాభివృద్ధి చెందుతూ పెరిగారు. తగిన వయసులో విద్యా భ్యాసాలు కూడా పూర్తి చేసుకున్నారు. అంతలోనే వారికి యవ్వనప్రాయం వచ్చింది.

వీరప్రతాపుడు తన కుమారులకు తగిన కన్యలకోసం దేశదేశాలకు దూతలను పంపించి యువరాణుల చిత్ర పటాలు తెప్పించాడు. వాటిలో నుంచి ఉత్తమ లక్షణాలు కలిగిన నాలుగు చిత్రపటాలు తీసుకుని ముందుగా పెద్దరాణి వద్దకు వెళ్లాడు. ఆ నలుగురి చరిత్రలనూ రాణికి వివరించి చెప్పి.. "వీరిలో నుంచి నీ కుమారునికి తగిన అమ్మాయిని ఎంచుకో!" అని చెప్పాడు. అప్పుడామె పద్మగంధిని తన కోడలిగా ఎంపిక చేసుకుంది. ఆ చిత్రపటాన్ని పెద్దరాణికి ఇచ్చేసి, మిగిలిన వాటితో రెండోరాణి వద్దకు వెళ్లాడు మహారాజు.

"మూడే తెచ్చారు. నాలుగో పటం ఏది?" అని ప్రశ్నించింది రెండోరాణి.

"ఆ అమ్మాయిని పెద్దవాడికి నిశ్చయించాం" అని సమాధానమిచ్చాడు ప్రతాపుడు.

"..అంటే అన్నివిధాలుగా బాగున్న సంబంధాన్ని పెద్దావిడ కొడుక్కి కట్టబెట్టి, మిగిలినవి మా ముఖాన పడేస్తారన్నమాట. అవసరం లేదు. మీకు మాపై అనురాగం ఉంటే ఆ సంబంధాన్నే నా కొడుక్కి కుదర్చండి. లేదంటే ఈ మూడుపటాలూ పెద్దావిడకే ఇచ్చేయండి" అన్నదామె.

రెండోరాణి మంకుపట్టు వల్ల చేసేదేమీ లేక వీరప్రతాపుడు పెద్దరాణికి ఇచ్చిన పద్మగంధి చిత్రాన్ని ఏదోవిధంగా వెనక్కి తెప్పించాడు. కానీ, ఈలోగా జరిగిందంతా మిగిలిన ఇద్దరు రాణులకూ తెలిసిపోయింది. దాంతో వాళ్లు కూడా 'పద్మగంధి'నే తమ కోడలిగా చేయాలని పట్టుపట్టారు. వాళ్లమధ్య తగువు తీర్చలేక వీరప్రతాపుడు తల పట్టుకున్నాడు. చివరికి ఆ నాలుగు చిత్రపటాలనూ పక్కకు పారేశాడు. తన నలుగురు కుమారులనూ పిలిచి..

"నాయనలారా! మీకు వివాహం చేయాలని నేను ఉత్తమ వంశాలకు చెందిన రాజపుత్రికలను ఎంపిక చేశాను. కానీ, మీ తల్లుల మధ్య వివాదాన్ని పరిష్కరించ లేకపోయాను. ఆ సంగతి వదిలేద్దాం. మీ అందరికీ కావలసినంత ధనం ఇస్తాను. మీరు కొంతకాలం దేశాటనం చేయండి. కోరిన కన్యలను వివాహం చేసుకుని, ప్రయోజకులై తిరిగి రండి" అని చెప్పాడు. తండ్రి ఆజ్ఞతో రాకుమారులందరూ శుభముహూర్తంలో దేశాటనకు బయల్దేరారు. సరిగ్గా ఏడాది తరువాత అదేరోజున కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు.

నలుగురిలో మొదటివాడైన విజయుడు ఉత్తమాశ్వాన్ని అధిరోహించి తూర్పుదిక్కుగా పదిరోజులపాటు అలుపెరగకుండా ప్రయాణించాడు.

**పదకొండోనాడు చీకటి పడే**

వేళకు ఒక పట్టణానికి చేరుకున్నాడు. ఊళ్లోకి వెళ్లే ముందుగా ఒక చావిడి కనిపించింది. ఆ రాత్రికి అక్కడే తలదాచుకోవచ్చని, గుర్రాన్ని కట్టేసి.. ఒకచోట నేల శుభ్రపరుచుకుని కూర్చున్నాడు. అంతలో దూరంగా కొంత వెలుగు కనిపించింది. అక్కడెవరో మనుషులు ఉండవచ్చని వెళ్లి చూడబోతే.. అదో శ్మశానం.

'అయ్యో! తెలియక వల్లకాటిలో ఇంతసేపూ కూర్చున్నాను. ప్రేతకర్మల కోసం ఈ చావిడిని కట్టి ఉంటారు. సరే.. ఇప్పుడు మళ్లీ ఎక్కడికో పోవడం ఎందుకు?! తెల్లవారిన తరువాతే చూసుకుందాం' అనుకుని ఆ రాత్రి నిద్రపోకుండా జాగారం చేస్తున్నాడు విజయుడు.

నడిరాత్రిలో ఒకమూల 'దభేల్'మని చప్పుడైంది. అటు వైపు పరుగెత్తి చూసేసరికి అక్కడ కోటగోడ కనిపించింది. దానిపక్కనే ఒక పెట్టె పడి ఉంది. శ్మశానంలో మండుతున్న ఒక కొరివిని తీసుకొచ్చి ఆ పెట్టె తెరిచాడు విజయుడు. అందులో ఒక యువతి మూర్ఛపడి ఉంది. నాడి బలహీనంగా కొట్టుకుంటున్నది. విజయుడు వెంటనే తనకు తెలిసిన వైద్యం అందించాడు. ప్రాణగండం తప్పింది. కానీ, పెట్టెలోనుంచి బయటికి తీసిన తరువాత నిలబడలేక మళ్లీ సోలిపోయింది. మెల్లిగా ఆమెను చావిడివరకు తీసుకుని పోయి తెల్లవారే వరకు ఆగాడు విజయుడు. అటుపైన గుర్రంపై పడుకోబెట్టి మెల్లగా నడిపించుకుంటూ ఊళ్లోకి వెళ్లాడు. ఒక బ్రాహ్మణుని ఇంటికి వెళ్లి.. "అయ్యా! మేము బాటసారులం. ఈమె నా భార్య. అనుకోకుండా జబ్బు పడింది. మీరు అనుమతిస్తే రెండురోజులు మీ ఇంట్లో ఉండి, వైద్యం చేయిస్తా" అని కోరాడు.

ఆ బ్రాహ్మణుడు అందుకు సమ్మతించి, ఒక గది చూపించాడు. ఆ యువతిని అందులో ఉంచి పగలంతా ఆమెకు అనేక ఉపచారాలు చేశాడు విజయుడు. ఆ సాయంత్రానికి ఆమెకు స్పృహ వచ్చింది.

"అయ్యా! మీరెవరు? ఈ ఇల్లెవరిది? నేనిక్కడికి ఎలా వచ్చాను?!" అని ప్రశ్నించిందామె.

**అప్పుడు విజయుడు..**

"తరుణీ! నేను సింధుబా రాజ్యాన్ని ఏలే వీరప్రతాపుని కుమారుణ్ని. పెళ్లాడేందుకు తగిన కన్యకోసం అన్వేషిస్తూ ఈ దేశానికి వచ్చాను. తెలియక శ్మశానంలో తలదాచుకున్నాను. నిన్న రాత్రి ఎవరో నిన్ను పెట్టెలో ఉంచి కోటగోడపై నుంచి పారవేశారు. నేనే నిన్ను ఇక్కడికి తీసుకొచ్చాను" అని తన గురించి వివరంగా చెప్పాడు. ఆమె మౌనాన్ని చూసి..

"ఇంతకూ నువ్వెవరు? ఎవరు నిన్నలా పెట్టెలో బంధించారు?!" అని ప్రశ్నించాడు.

"ఆర్యా! నాపేరు హేమ. నేను ఈ పట్టణపు రాజు బలవర్ధనుల వారి కుమార్తెను. నా చిన్నతనంలోనే మా అమ్మ చనిపోయింది. మా తండ్రిగారు ఇటీవలే వినీతి అనే ఆమెను రెండోపెళ్లి చేసుకున్నారు. కాపురానికి వచ్చినప్పటి నుంచి ఆమెకు నామీద పట్టరాని ఈర్ష్య ఉండేది. రెండు రోజుల కిందట మా తండ్రిగారు వేటకు వెళ్లారు. నిన్నరాత్రి మా సవతి తల్లి నన్ను తన మందిరానికి పిలిచింది. నేను వద్దంటున్నా ఏదో ఫలహారం చేతికిచ్చి తినమని బలవంత పెట్టింది. నాకు అనుమానం కలిగి తినకుండా మూట గట్టుకున్నాను. ఆమె నన్నంతటితో విడిచిపెట్టకుండా గంధము పూయించి, పువ్వులు ముడిచి.. ఏదో పరిమళ ద్రవ్యం తీసుకు వచ్చి వాసన చూపించింది. నాకు వెనువెంటనే స్పృహ తప్పింది" అని తన కథను వివరించిందామె.

"అయితే నీకు స్పృహ తప్పించి కడతేర్చాలని ప్రయత్నించిందన్నమాట. కొన ఊపిరితో నా కంటపడ్డావు కనుక కోలుకోగలిగావు" అని ఆ కథను పూర్తిచేశాడు విజయుడు.

ఆమె తన రెండుచేతులూ జోడించి.. "ప్రాణదాతా! నేను మళ్లీ ఇంటికి తిరిగివెళ్లను. నన్ను మీరు చేపట్టగలిగితే పాదదాసినై సేవిస్తాను" అన్నది.

ఆమె గుణం, రూపం విజయుని మనసును తొలి చూపులోనే ఆకర్షించాయి. తన మనసులోని మాటనే ఆమె అభ్యర్థన రూపంగా చెప్పినందువల్ల వెనువెంటనే పాణి గ్రహణం చేశాడు. గాంధర్వపద్ధతిలో అప్పటికప్పుడే వారిద్దరూ భార్యాభర్తలయ్యారు.

ఆ మరునాడు అంగడికి వెళ్లిన విజయుడు కొద్దిసేపటికే ఆదుర్దాగా వెనుతిరిగి వచ్చాడు.

"హేమా! నిన్ననే మీ తండ్రి వేటనుంచి తిరిగి వచ్చారట. నువ్వు ఎవరితోనో లేచిపోయావని మీ సవతితల్లి పుకారు పుట్టించిందట. నిన్ను నీ ప్రియునితోపాటు బంధించి తెస్తే గొప్ప బహుమానం ఇస్తానని మీ తండ్రి భటులను నియోగించారట. ఇప్పుడు మనం నిజం చెప్పినా నమ్మరు. వీలైనంత వేగంగా ఈ పట్టణం విడిచిపెట్టి వెళ్లిపోవాలి మనం" అన్నాడు.

ఆమెకు పురుషునిలా మారువేషం వేయించి, అప్పటికప్పుడు ప్రయాణం కట్టించాడు. కొన్ని దినాల పాటు ఎక్కడా ఆగకుండా అతివేగంగా ప్రయాణించి, వాళ్లిద్దరూ మరో పట్టణానికి చేరుకున్నారు. అక్కడో సత్రంలో బసచేసి ఉండగా హేమ ఇలా ప్రశ్నించింది.

"నాథా! ఇంకా మనం ఎన్నిరోజులు ఈ కష్టాలు పడాలి? మనకు సుఖాలు దక్కేదెన్నడు?".

విజయుడు చిరునవ్వుతో ఆమె చేతిని పట్టుకుని..

"హేమా! రేపటితో మన కష్టాలు తీరాయని భావించు. ఈ దేశపు రాజు సరసుడని విన్నాను. రేపే వెళ్లి ఆయన దర్శనం చేస్తాను. రేపు సాయంత్రానికల్లా నీ ఒళ్లంతా బంగారుమయం చేస్తాను. నిన్ను ఏడంతస్తుల మేడలో, పట్టుపరుపుల మీద కూర్చోబెడతాను" అని ఓదార్చాడు.

సరిగ్గా విజయుడు పై మాటలు చెబుతున్న సమయంలోనే, సత్రపు గది కిటికీకి ఆవలివైపు రహదారిపై ఒకాయన నిలబడి ఉన్నాడు. అతడు మరెవరో కాదు.. మారువేషంలో ఉన్న ఆ దేశపు రాజు భీమవర్మ. విజయుని మాటలు ఆయన చెవిలోనే పడ్డాయి.

"ఇతగాడెవరో అసాధ్యుడిలా ఉన్నాడు. నన్ను చూసిన మరుక్షణంలోనే బంగారం కురిపిస్తానంటున్నాడు. చూద్దాం.. ఈ మాటలన్నీ డాంబికాలో, యథార్థాలో" అనుకుంటూ కోటకు తిరిగి వెళ్లాడు. తెల్లవారుతూనే..

"సత్రంలో విడిదిచేసిన విదేశీ దంపతులలో మగవాడిని మర్యాదపూర్వకంగా సభకు ఆహ్వానించి తీసుకురండి" అని భటులను ఆజ్ఞాపించాడు.

రాజాజ్ఞ ప్రకారం తనవద్దకు వచ్చిన భటులను చూసి, విజయుడు ఆశ్చర్యపోయాడు. వెతకబోయిన తీగ కాలికి తగలడం ఇదే కాబోలనుకుని, రాజసభకు తగినట్లుగా హుందా అయిన వేషధారణతో వెళ్లాడు. అప్పటికే సింహాసనంపై కూర్చుని ఉన్న భీమవర్మకు వినయంగా నమస్కరించాడు. ఆయన ఏమీ మాట్లాడకుండా తనకు సమీపంలోని ఒక ఆసనాన్ని చూపించి కూర్చోమని సైగ చేశాడు.

ఆ తరువాత విజయుని వంక చూడకుండానే సభ నిర్వహించాడు. మధ్యాహ్న వేళకు సభ చాలించి భీమవర్మ సింహాసనం నుంచి పైకి లేచాడు. ఆయన వెంట రాజమందిరం వరకు కొందరు అనుసరించారు. అలా అనుసరించిన వారంతా ఐదు ద్వారాలు దాటి వెళ్లేసరికి ఆగిపోయారు. మంత్రి ఒక్కడే ఆరో ద్వారం వరకు వెళ్లాడు. విజయుడు మాత్రం ఏడోద్వారం వరకు వెళ్లాడు. అప్పుడు కూడా భీమవర్మ తనతో ఏమీ మాట్లాడకపోవడం వల్ల విజయుడు తానే కల్పించుకున్నాడు.

"మహారాజా! ఇక సెలవిప్పిస్తే వెళ్లి వస్తాను" అన్నాడు.


"అలాగే వెళ్లిరండి!" అన్నాడు భీమవర్మ.

వెనుకటి ద్వారాలనుంచి ఇదంతా చూస్తున్న వారంతా ఆశ్చర్యపోయారు. 'ఈయనెవరో రాజుగారికి బాగా సన్నిహితుడై ఉండాలి' అనుకున్నారు.

విజయుడు అక్కడినుంచి బయటికి వస్తూనే.. "ఎవరక్కడ?" అన్నాడు గంభీరంగా..పక్కనే ఉన్న మంత్రి ముందుకు వచ్చి.. "నేను!" అని మెల్లిగా సమాధానమిచ్చాడు.కుడిచేతి పిడికిలి మూసి నడుముపై ఉంచుకుని వీరత్వం ఉట్టిపడుతుండగా.. పైనుంచి కిందికి ఒకసారి చూసి..

"నువ్వేనా మంత్రివి?! మాకిప్పుడు పారలు, గునపాలు వగైరా సాధనాలతోపాటు కూలివాళ్లు కావాలి. భూమి కొలతలకు వాడే గొలుసులు కూడా కావాలి. మూడువందల మంది భటులు కూడా నావెంట రావాలి" అన్నాడు విజయుడు."చిత్తం ప్రభూ! ఒక్క అరఘడియలో ఏర్పాటు చేస్తాను" అని అక్కడినుంచి వెళ్లాడు మంత్రి.

ఆయన మాటిచ్చిన విధంగానే విజయుడు కోరినవన్నీ ఏర్పాటయ్యాయి. గుర్రాన్నెక్కి భటులు అనుసరిస్తుండగా అన్నివీధులూ తిరుగుతూ.. ఒక పెద్ద భవంతి ముందు ఆగాడు విజయుడు.



## బంగారం రాలుతదని

ఒక ఊళ్లె ఇద్దరు ముసలమ్మలు ఉండేటోళ్లు. ఆళ్ల ఇండ్లు గూడ పక్కపక్కన్నే ఉంటుండె. అండ్ల పెద్దామెది దానగుణం, దయగల్ల పానం. ఉన్నకాడికి అందరికి సాయం జేత్తుండె. ఇగ రెండో ఆమె బాగ కువారమున్న మనిషి. ఎదురుంగోల్లు ఎవ్వలు తెల్లగున్న ఓర్వక పోతుండె. ఎట్లనో ఇద్దరికీ బువ్వకైతె తిప్పలు లేకుండ ఎల్లుబాటు అయితుండె. ఒకపారి కాలం కలిసి రాలె. తిండి గింజలకు శాన తిప్పలయ్యింది. ఈ ఇద్దరికి శెరో మేకపిల్ల ఉండె. ఈల్లకే లేకపాయె! ఇంగ వాటికేం బెడుతరు? మేకపిల్ల గోస జూసిన పెద్ద ముసలమ్మ.. అడివికి వోయి దాని బతుకు అది బతుకుతదని అనుకుని, దాన్ని ఇంట్లకెల్లి ఎల్లగొట్టింది.అవ్వను ఇడ్శిపెట్ట బుద్ధిగాకున్నా.. మేకపిల్ల ఏడ్సుకుంట అడివిలకు వోయింది. అవ్వను యాజ్జేసుకుంట 'మే! మే!' అనుకుంట ఒర్రింది. అది 'మే! మే!' అని ఒర్రినకొద్దీ.. పెద్ద ముసలమ్మ ఇంట్ల బంగారం, వజ్రాలు, ముత్యాలు రాలవట్టినయి. ఆమె మస్తు ఖుషీ అయ్యింది. ఎన్ని ముత్యాలు, వజ్రాలు అచ్చినయో కొలుసుకద్దమని తవ్వ కోసం చిన్న ముసలమ్మ కాడికి వోయింది. 'తిండి గింజలన్ని అయిపాయె. మరి గీమె ఏం కొలుసుకుందమని తవ్వ అడుగుతంది? గదేందో తెల్సుకోవాలె!' అనుకొని, తవ్వ అడుక్కు శింతపండు అంటివెట్టి ఇచ్చింది చిన్న ముసలమ్మ.. ఎంతైన ఇకమతులది గదా!

పెద్ద ముసలమ్మ ముత్యాలు, వజ్రాలు అన్ని కొలుసుకున్నది. అయితే తవ్వ అడుక్కు ఒక ముత్యం అంటుకొని ఉండె.. దాన్ని పెద్ద ముసలవ్వ సూడలే. అట్లనే వాపస్ ఇచ్చింది. అడుక్కు అంటుకున్న ముత్యాన్ని సూడంగనే.. చిన్న ముసలమ్మ ఆగమగమైంది. అట్లిట్ల బుదురకిచ్చి ఇకమతితోని మేక ఏడ్సుడు గురించి కూనం దీసింది. అన్ని సంగతులు అర్సుకొని చిన్న ముసలమ్మ ఆమె మేక ఏడ్వకున్నా.. ఇయ్యరమయ్యర జోపి, వయ్యరవయ్యర ఏడ్శెతట్టు జేశి అడివికి తోలింది. ఈ మేక వొయ్యి 'మే! మే!' అని ఒర్రంగనే.. బంగారం, ముత్యాలు, పగుడాలు రాలుతయని నోరు దెర్సుకొని సూడవట్టింది చిన్న ముసలమ్మ. కని.. మీదికెల్లి అన్ని మేక గొతికెలు రాలి వడ్డయి. ఇల్లంత కంపుకంపు అయ్యింది. ముసలమ్మ నెత్తి నోరు గొట్టుకుంది.



## జాయ సేనాపతి

జరిగిన కథ :

ద్వీపరాజ్య రాకుమారుడు జాయప.. అనుమకొండ చేరి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. ఒకనాడు మహాసేనాని మల్యాల చౌండ నగరికి వెళ్లాడు. మాటల మధ్యలో తన తల్లి కొంచెం నలతగా ఉన్నారనీ, తనను తలచుకుంటూ దుఃఖితులవుతున్నారనీ తెలుసుకున్నాడు. బాధతో నగరి నుంచి బయటికి వచ్చేశాడు. తల్లి రూపాన్ని తలచుకొంటూ.. మౌనంగా రోదిస్తూ, ఎక్కడెక్కడో తిరిగాడు. అదే సమయంలో మహా స్థపతిజక్కనాచార్యులను అనుమకొండకు ఆహ్వానించాడు కాకతీయ చక్రవర్తి.చక్రవర్తి ఆహ్వానంపై స్థపతి జక్కనాచార్యులు అనుమకొండకు వచ్చారు. రాజ్యంలోని స్థపతులు, సూత్రధారులు, వర్ధంకులు.. మొదలైన సమస్త శిల్పపరివారం వెంటరాగా.. మహారాజు అధిరోహించే మహామత్తగజంపై ఆయన్ని కూర్చుండబెట్టి, ఊరేగింపుగా రాచనగరికి తోడ్కొని వెళ్తున్నాడు కాకతీయ ఆస్థాన స్థపతి కానోజు.బాజా భజంత్రీలు ముందు పోతుండగా స్థపతులు లాంటి పెద్దలు గజానికి అటూ ఇటూ నడుస్తున్నారు. మిగిలిన పరివారం వెనక సాగుతున్నది. పురవాసులు దారి తప్పుకొంటూ ఆ మహా స్థపతికి కైవారాలు చేస్తుండగా, దారి పక్కన ఓ బండపై దుఃఖిస్తూ కూర్చున్న జాయప.. కళ్లు తుడుచుకుని తలెత్తి కుతూహలంగా చూశాడు.

ఎదురుగా మహా మత్తగజం. అతనికి చిన్ననాటి నుంచి అత్యంత సాన్నిహిత్యం ఏనుగులతోనే. స్నేహితుడితో తన మనసులో బాధ చెప్పుకొన్నట్లు.. చిన్నగా కూజితం చేశాడు. అప్పుడు జరిగిందొక అద్భుత సన్నివేశం..

బాజా భజంత్రీల వాళ్లు ముందుకు కదిలారు గానీ.. మత్తగజం హఠాత్తుగా ఆగిపోయింది. తల తిప్పి.. ఏడుస్తున్న జాయపను చూసింది. గట్టిగా ఘీంకరించింది. అప్పుడే అందరూ చూశారు. మహామత్తగజం మళ్లీ ఘీంకరించింది. అది చెప్పినమాట ఏదో అర్థమైనట్లు కళ్లు తుడుచుకుని ఆ మత్తగజం దగ్గరికి వెళ్లాడు జాయప. గురువు నాగంభట్టు చెప్పిన సుభాషితం గుర్తొచ్చింది.

పద్మాకరం దినకరో వికచం కరోతి
చంద్రో వికాసయతి కైరవచక్రవాలం
నాభ్యర్థితో జలధరోపి జలం దదాతి
సంతః స్వయం పరహితే విహితాభియోగాః

(సూర్యుడు ఎవ్వరూ ప్రార్థించకుండానే కొలనులో తామరను వికసింపజేస్తాడు. చంద్రుడు ఎవ్వరూ అడగకపోయినా కలువలను వికసింప చేస్తాడు. మేఘుడు యాచించకపోయినా నీటిని ఇస్తున్నాడు. సత్పురుషులెప్పుడూ పరులకు సాయపడటానికే ఇష్టపడతారు.)

తనను ఊరడించడానికి ఆగిన ఆ మహామత్తగజానికి నమస్కరించాడు జాయప. మహాగజం అతణ్ని తన తొండంతో పైకి ఎత్తుకుని, ముఖం వద్దకు తీసుకుంది. మావటివానితో సహా అందరూ విభ్రమంగా చూస్తున్నారు.

జాయప ఎలాంటి తొణుకు లేకుండా ఆకాశమంత ఎత్తున్న ఆ గజరాజాన్ని నిమురుతూ ఏదేదో చెప్పాడు.

కింద ఉన్న ఓరుగల్లు ఆస్థాన స్థపతి కానోజు కొంత విస్తుపోయినా, అవతల మహారాజు వారి దర్శన సమయం మించిపోతున్నదన్న ఆలోచనతో.."మావటీ! ఎవరు ఆ పిల్లవాడు? ఏం జరుగుతున్నది? సమయం మించిపోతున్నది! దిగమని చెప్పు వాడికి".. అంటూ తొందరపెట్టాడు."చిత్తం.. బాబూ! దిగు దిగు".. అన్నాడు ఆ మావటి ఆశ్చర్యం నుంచి బయటపడి.మళ్లీ ఆ మహాగజానికి ఏదో వివరించాడు జాయప. మత్తగజం అతణ్ని కిందికి దింపింది. "అయ్యా.. మహామత్తగజాన్ని అధిరోహించిన మహానుభావులు ఎవరో తెలుసుకోవచ్చా?" అడిగాడు జాయప.

"ఆయన హొయసల సామ్రాజ్య మహాస్థపతి శ్రీ జక్కనాచార్యవర్యులు. మేము కాకతీయరాజ్య ఆస్థాన స్థపతులం" చెప్పాడు కానోజు.

కళ్లు తుడుచుకుని గజం ముందు సాష్టాంగపడ్డాడు జాయప. చేతులు పైకెత్తి అంబారీలోని ఆయనకు కనిపించేలా కైవారం చేశాడు. మళ్లీ మహాగజానికి నమస్కరించి, మళ్లీ ఏదేదో చెప్పి పక్కకు తొలగాడు. గట్టిగా ఘీంకరించిన మహామత్తగజం.. అక్కణ్నుంచి భారంగా కదిలింది. ఇది చూసిన పురజనులు జాయపను అబ్బురంగా చూస్తుండగా.. మరోవైపు సాగిపోయాడు జాయప.రాత్రి రెండో జాము అవుతున్నది. అలా ఆగకుండా తిరుగుతూనే ఉన్నాడు జాయప. ఊరు నిద్ర కోసం ఆవులిస్తున్నది. వీధులు పలచబడుతున్నాయి. దారుల వెంట కాగడాలు కూడా నీరసంగా వెలుగుతున్నాయి. దగ్గరగా కుక్కల అరుపులు.. దూరంగా నక్కల ఊళలు.. ఓ వీధి మలుపువద్ద ఎవరినో చూసి ఆగిపోయాడు జాయప. ఎదురుగా సుబుద్ధి. ఆందోళనగా చూస్తున్నాడు. తిరిగి తిరిగి వెతికి వెతికి అలసినట్లున్నాడు.

"యువరాజా! ఏమిటిది? చెప్పకుండా ఎక్కడికెళ్లారు. ఏమిటీ డొంకల వెంట తిరగడం? ఏమైంది మీకు?".

సుబుద్ధిని చూడగానే దుఃఖం కట్టలు తెంచుకున్నట్లు గట్టిగా ఏడ్చాడు జాయప. ఎన్నాళ్లుగానో హృదయంలో గడ్డకట్టుకున్న దుఃఖం జలపాతంలా ఉరికింది. ధూళి ధూసరితమై, స్వేదంతో తడిసిన దుస్తులతో.. దైన్యం మూర్తీ భవించిన కౌమారంలా ఉన్నాడు జాయప. కదిలిపోయాడు సుబుద్ధి.


"అయ్యో.. జాయపా! నా తండ్రి.. ఏమైంది మీకు?" ఆందోళనగా అడిగాడు.

"అమ్మ! అమ్మ కావాలి.. మామయ గారూ!"..

వెక్కి వెక్కి ఏడుస్తూ జాయప చెప్పిన మాట వినగానే.. ఆయన ఆందోళన అంతా తగ్గిపోయింది. తల్లిపై ఇంత కాలంగా గుండెల్లో గూడుకట్టుకున్న బెంగ ఇప్పుడు బయటపడింది. అందుకే ఇలా పిచ్చెక్కినట్లు తిరిగాడు. కళ్లు తుడిచి కదిపి తన గుర్రంపై కూర్చోబెట్టి చెప్పాడు..


"రేపు ఓ వర్తకబిడారు దక్షిణాదికి బయల్దేరుతున్నది. మీరు ఆ బిడారుతో ద్వీపరాజ్యం వెళ్లే ఏర్పాటు చేస్తాను. కాస్త ఉపశమించండి. తమ్ముడు భైరయతో మాట్లాడదాం.. సరేనా!? సరేనా!?" అంటూ ఊరడించాడు.

'సరే!' అన్నట్లు జాయప తల ఊపాక.. ఇద్దరూ అధిరోహించిన అశ్వం వారి ఇంటి వైపుగా కదిలింది. ఆవలగా చీకట్లో.. ఇద్దరు వ్యక్తులు ఎక్కి ఉన్న మరో రెండు అశ్వాలు చౌండ నగరి వైపు పరుగు తీశాయి.



RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
ఆదివారం 29 జూన్ 2025

# శ్రీసాయినాథుని మార్గనిర్దేశనం



సబ్‌కా మాలిక్ ఏక్.. అంటే అందరి ప్రభువు ఒక్కరే అని గొప్ప సిద్ధాంతం ప్రబోధించారు షిరిడీ సాయిబాబా. ఆయన్ని పూజించడానికి%ొ%ఎలాంటి నియమాలు అవసరంలేదు. నిర్మలమైన మనస్సుతో పూజించినవారిని కరుణిస్తానని ఆయనే స్వయంగా చెప్పారు. సాయిబాబాను గురువు, సాధువు, ఫకీరు అని ప్రియంగా పిలుచుకుంటారు భక్తులు. కుల, మతాలకతీతంగా అందరూ సమానులు అని ప్రబో ధించారు సాయినాథుడు. అందుకే ఆయన్ను ము స్లింలు, హిందువులు పూజిస్తారు. మసీదులో నివసించిన సాయినాథుడు గుడిలో సమాధి అవడమే అందుకు నిదర్శనం.సాయినాథుడు గోధుమలను విసిరి ఆ పిండిని ఊరి పొలిమేరల్లో జల్లించి ఊరి నుంచి కలరా వ్యాధి ని తరిమివేసారు. నీటితో దీపాలు వెలిగించారు. భక్తు ల పాపకర్మలను తానే స్వయంగా కడిగేసేవారు. తన ను ఆశ్రయించిన భక్తులను ఎల్లవేళలా కాపాడేవారు. కోర్కెలు తీర్చేవారు. తన చెంతకు వచ్చినవారికి వారి కి ఇష్టమైన దేవుడి రూపంలో కనిపించేవారు. ఇలా ఎన్నో%ొ% ఎన్నెన్నో మహిమలను చూపేవారు. అయి నా కూడా సద్గురు సాయి తాను దైవం అని ఎప్పుడూ ఎక్కడా చెప్పలేదు. తనను దైవంగా కొలిచే భక్తులతో ఆయన ఎప్పుడూ తాను దైవాన్ని కాదని, తనను కేవలం గురువుగానే భావించాలని చెప్పేవారు. ఈ జగ త్తులో దైవానికి మించినది ఏదీ లేదని భక్తులకు బోధించేవారు సాయినాథులు. అయినా ఆయనతో కలిసి జీవించినవారు సాయిబాబా సాక్షాత్తు దైవ స్వరూపులని, ఆయన సద్గురువు మాత్రమేకాదని ఆయన లీలలు సాక్షాత్తు చూశామని విశ్వసించారు.అంతేకాదు భగవంతుడిని ఏవిధంగా ఆరాధిం చాలి. భగవంతుడి పట్ల వినయ విధేయులుగా ఎలా ఉండాలో తానే స్వయంగా ఆచరించి భక్తులకు మార్గ నిర్దేశం చేశారు సాయిబాబా. సాయిబాబా తన భక్తుల కు రెండు నియమాలు తప్పకుండా పాటించాలని ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. అవి శ్రద్ధ– సబూరి. ఈ రెండు లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని సూచించా రు. శ్రద్ధ అంటే విశ్వాసం, భక్తి, దీక్ష అని, సబూరి అంటే ఓర్పు, సాధన అని సందేశమి చ్చారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా శ్రద్ధ, సబూ రి వుంటే వాటిని పరిష్కరించుకోగలుగుతారని చెప్పే వారు. భగవంతుడు సృష్టించిన జీవరాశులన్నీ సమానమే అని చెప్పడానికి, ప్రతి దానిలో తాను ఉన్నానని చాటి చెప్పడానికి భక్తులకు ఎన్నో నిదర్శనా లు చూపించేవారు. ఏదో అవినాభావ సంబంధం ఉంటేనే ఒకర్ని ఒకరు కలుసుకుంటారు. ప్రత్యక్ష లే దా పరోక్ష సంబంధం లేకుంటే ఒకరి దగ్గరకు ఇంకొక రు రారు. కనుక అలా వచ్చిన వ్యక్తులు లేదా జంతువు లు కానీ మీ వద్దకు వస్తే నిర్దాక్షిణ్యంగా వాటిని తరిమి వేయకండి. మన వద్దకు వచ్చినవారిని ప్రేమతో ఆద రించాలి. జంతువులు అయినా అంతే. తోటి వ్యక్తుల ను, జంతుజాలాన్ని ఆదరించడం వల్ల మన సంపద లు ఏమీ కరిగిపోవు. దాహార్తితో వచ్చినవారికి తాగ డానికి నీళ్లు ఇచ్చి దాహం తీర్చాలి. ఆకలితో ఉన్నవా రికి కడుపునిండా అన్నం పెట్టాలి. కట్టుకోడానికి బట్ట లు లేక బాధపడేవారికి దుస్తులు ఇచ్చి ఆదుకో. అవస రమైనవారికి నీ ఇంటి వసారాలో విశ్రాంతి తీసుకో మని చెప్పు. ఇలా మానవ సేవ చేస్తే మాధవ సేవ చేసినట్లే. భగవంతుడు సంతోషిస్తాడు. అప్పుడు ను వ్వు భగవంతుడికి దగ్గర అయినట్లే. ఇలా సాయినా థుని బోధనలు ఎంతో ప్రబోధాత్మకంగా ఉంటాయి.

# నారద ముని సంతానం



ఆబాల గోపాలానికీ తెలిసిన మునిపుంగవుడు నారదుడు. ఎల్లవేళలా నారాయణ నారాయణ అనే మంత్రం జపిస్తూ లోకాలన్నీ తిరుగుతాడు. సనాతన ధర్మ సంప్రదాయంలో మనిషి. మనీషిగా, మహాత్ము డుగా ఉన్నతిని అందుకొని ముముక్షువుగా పరమప దంచేరి మహర్షిగా దైవత్వాన్ని పొందుతాడు. ఆజన్మ బ్రహ్మచారి అయిన నారదుడు బ్రహ్మదేవుని మానస పుత్రుడు. విష్ణు భక్తుడు. పరమశివుని ప్రియశిష్యుడు. పధ్నాలుగు లోకాలను ఇచ్ఛామాత్రంగా చుట్టిరాగల బ్రహ్మర్షి. ఆధ్యాత్మిక సాధనలో ఆయనకు ఆయనే సాటి. ఎలాంటి సంసార సంబంధమైన సమస్యలు లేకుండా ఎంతో హాయిగా తిరిగే ఆయనకు ఓ రోజు విచిత్రమైన కోరిక కలిగింది. భూలోకంలో భవసాగరా న్ని దర్శించాలన్న ఆసక్తి కలిగి విష్ణుమూర్తి దగ్గరకు వెళ్ళాడు. సంసారం మాయ అంటారు కదా! అదేంటో తెలుసుకోవాలని ఉందని తన కోరికను విష్ణుమూర్తికి తెలియజేస్తాడు. భూలోకంలో ఒక కొలను (కాకినాడ దగ్గర, సర్పవరం భావనారాయణ గుడి ఎదురుగా వున్న తటాకము) చూపించి అందులో స్నా నం చేసి రమ్మంటాడు మహావిష్ణు.

సరేనంటూ వెంటనే వెళ్ళి అందులో దిగి స్నానం చేసి వచ్చేసరికి, నారదుడు ఒక స్త్రీగా మారి, పూర్వజన్మ జ్ఞానాన్ని కోల్పోతాడు. అంతలో అటుగా వచ్చిన ఒక రాజు, స్త్రీ రూపంలో వున్న నారదుడిని చూసి మోహం చి ఆమెను వివాహము చేసుకుంటాడు. సంసార బం ధాల్లో చిక్కుకుంటాడు. వీరికి 60 మంది సంతానం కలుగుతా రు. కొన్నేళ్ళ తరువాత శత్రువులతో జరిగిన యుద్ధములో, రాజు తన 60 మంది పుత్రులతో సహా మరణిస్తారు. స్త్రీ రూపంలో వున్న నారదుడు అంతు లేని దు:ఖానికి గురవుతాడు. మరణించిన వారికి ఉత్తర క్రియలు జరిపించి తరువాత తాను పూర్వం స్నానం చేసిన కొలనులో స్నానం చేయడంతో, అతనికి స్త్రీ రూపం పోతుంది. అయినాపుత్రులు యుద్ధంలో మరణిం చిన దు:ఖము నుంచి తేరు కోలేకపోతాడు. అప్పుడు విష్ణువు ప్రత్యక్షమై, ఇదంతా తన మాయ వల్ల జరిగిందని చెపుతాడు. నారదుడి సంతానం పేరు శాశ్వ తంగా నిలిచి వుండేలా వారు పేర్లే కాలప్రమా ణాలుగా మారి, సంవత్సరం పేర్లుగా మారుతా యని వరమిచ్చాడు. అలా నారదుడి సంతానమైన ప్రభవ, విభవ, శుక్ల , ప్రమోద, ప్రజాపతి, అంగీరస, శ్రీముఖ, భావ, యువ, ధాత, ఈశ్వర%ొ% ఇలా 60మంది పుత్రుల 60 మంది పేర్లే ఇప్పుడు మనం వుపయోగిస్తున్న సంవత్సరం పేర్లుగా వ్యాప్తిలోకి వచ్చాయి.

# భక్తి అనేది ఓ మధురమైన భావన

**భగవంతుడి కోసం తన అనుకున్న సర్వస్వాన్నీ అర్పించటమే భక్తి. నిజమైన భక్తి అనుభవైకవేద్యమైనదే తప్ప ఇదీ అని చెప్పగలిగేది కాదు. అందుకే నిజమైన భక్తుడు నిరంతరం సాధన చేస్తూనే ఉంటాడు.**



భగవంతుడిని ప్రేమించడం భక్తికి తార్కాణం. ఆయన కోసం అశ్రులు చాచడం, ఆరాట పడటం, ఏడ్వటం, బాధ పడటం అన్నీ భక్తికి నిదర్శనాలే. భగవంతుడికి అన్నీ అర్పించడమే భక్తి. కలిమి లేముల్లో, సుఖదుఃఖాల్లో ఒకటేమిటి ప్రతిస్థితిలో, ప్రతి అవస్థలో, అన్ని వ్యవస్థల్లో, అంతటిలో భగవంతుడిని చూడగలగడమే భక్తి. అనుక్షణం అణువణువునా పరమాత్మను హృదయంలో దర్శించడం భక్తి అవుతుంది. భగవంతుడిని అనుభవించటం భక్తి. అనుభవంలోకి తెచ్చుకోవటం భక్తి.


తమ మనస్సుకు నచ్చిన ఇష్టదైవాన్ని ప్రసన్నం చేసుకునేందుకు భక్తులు తమకు తోచిన రీతిలో ప్రార్థిస్తుంటారు. మంత్రాలు పఠిస్తారు. పూజలు, జపాలు చేస్తారు. ఇంకొంతమంది కోరికలు నెరవేరడానికి ఉపవాసాలు ఉంటుంటారు. వ్రతాలు చేస్తుంటారు. ఇవన్నీ భక్తి కలిగిన వారు చేసే వివిధ సాధనా మార్గాలు మాత్రమే. అంతేకానీ పరిపూర్ణ భక్తికి ప్రతీకలు మాత్రం కావు. భగవంతుడిని ఆరాధించే కొద్దిసేపైనా ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా మనసా వాచా కర్మణా భగవంతునిపైనే మనసును లగ్నం చేసి తనను తాను భగవంతుడికి అర్పణ చేసుకోవడమే అసలైన భక్తి అవుతుంది. ఇటువంటి భక్తి అత్యంత అమోఘమైంది. భగవంతుడికి భక్తులను దగ్గర చేసేది ఇటువంటి భక్తి మార్గం మాత్రమే.భగవంతుడిని మనసా స్మరిస్తూ, అన్యథా శరణం నాస్తి, త్వమేవ శరణం మమ అని మనల్ని మనం ఆయనకు అర్పించుకోవడమే భక్తి. ఏమీ ఆశించకుండా, కేవలం ఆ సర్వేశ్వరుడిని స్మరించడమే భక్తి. రాముడిపై హనుమంతుడికి ఉండేది భక్తి. శివుడిపై నందీశ్వరునికి ఉండేది భక్తి. గురువుపై శిష్యునికి ఉండేది భక్తి. భగవంతుడి తత్వం తెలుసుకున్న వారికి భక్తి గుండెలోతుల నుంచీ పొంగుకొస్తుంది. ఆయన మీద విశ్వాసం ఉన్న వారు చేసే ప్రతీ పనిలోనూ భక్తి అంతర్లీనంగా ఉంటుంది.భక్తి అంటే భగవంతుని వద్దకు వెళ్లి మన కోర్కెల చిట్టా చదవటం కాదు. ముడుపుల పేరుతో దేవుడితో లావాదేవీలు జరపడం అంతకన్నా కాదు. ఇవన్నీ కేవలం సాధనా మార్గాలు మాత్రమే. కోర్కెల గురించి మాత్రమే సర్వాంతర్యామిని ప్రార్థించాలనుకునేవారికి అసలు భక్తితత్వం బోధపడలేదని తెలుసుకోవాలి. పరమాత్మ సర్వాంతర్యామి. ఆయనకు తెలియనిది లేదు. అలాంటి సర్వవ్యాపకుడికి మన కోర్కెలు తెలిపి, 'ఇదీ నా ఫలానా అవసరం, దాన్ని తీర్చు' అని చెప్పుకోవడం హాస్యాస్పదమే కదా! మనతోపాటు, మన భూత భవిష్యత్ వర్తమాన కాలాల్ని సృష్టించిన ఆ దేవదేవుడికి, మనకు ఏం కావాలో ఏం అక్కర్లేదో తెలియదా..?


భగవంతుడిపై అచంచల విశ్వాసం, నమ్మకం ఉండాలి. మరి భగవంతుడి గురించి ఎలా తెలుసుకోవాలి? ఎవరు చెబుతారు? అనే ప్రశ్న ఉదయించినప్పుడే ఆలోచన, సాధన మొదలవుతాయి. అవే క్రమంగా పరిశోధనగా మారతాయి. నచికేతుడి తండ్రి వాజశ్రవుడు. అతడు విశ్వజిత్ అనే యాగం చేస్తూ అందులో భాగంగా అనేక దానాలు చేస్తుంటాడు. తండ్రి చేస్తున్న దానాల్ని గమనించిన నచికేతుడు 'నాన్నా! నన్ను ఎవరికి దానం చేస్తావు?' అని అడిగాడు. యాగ పనులతో తీరికలేకుండా ఉన్న వాజశ్రవుడు పిల్లవాడి మాటలకు విసుగెత్తి 'నిన్ను యముడికి దానం ఇచ్చాను' అన్నాడు. వెంటనే నచికేతుడు తనను తాను సమర్పించుకునేందుకు యముడి వద్దకు వెళ్లాడు.యముడు పిల్లాడిని చూసి ముచ్చటపడి మూడు వరాలు ఇస్తానంటాడు. అందులో ఒక వరంగా బ్రహ్మజ్ఞానం గురించి చెప్పమంటాడు నచికేతుడు. పసిబాలుడు ఊహించని వరం కోరేసరికి ఆశ్చర్యపోతాడు యముడు. అనేక ఆశలు చూపించి అతని దృష్టి మరల్చాలని చూస్తాడు. కానీ, నచికేతుడు దేనికీ లొంగడు. తన ప్రశ్నకు సమాధానం కావాలని పట్టుబడతాడు. బాలుడి పట్టుదలకు సంతోషించిన యముడు అతడికి బ్రహ్మజ్ఞానం బోధిస్తాడు. అదే కఠోపనిషత్తుగా అవతరించి అందరికీ ఆత్మజ్ఞానాన్ని అందిస్తున్నది. ఇలా తెలుసుకోవాలన్న తపన ప్రశ్నించిన భక్తుడితోపాటు మనందరినీ తరింపజేసింది. భగవంతుని పొందడానికి భాగవతంలో శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మని వేదనం ఇలా తొమ్మిది రకాల మార్గాలు సూచించారు. ఇవే నవవిధ భక్తిమార్గాలుగా ప్రసిద్ధి. ఏ మార్గాన్ని ఎంచుకున్నా అంతిమంగా భగవం తుడి అనుగ్రహం లభిస్తుంది. నిర్మలమైన భక్తికి భగవంతుడి అండదండలు ఉంటాయి. నిశ్చలమైన భక్తుడికి స్వామి కటాక్షం తప్పకుండా సిద్ధిస్తుంది.

### దేవుణ్ని ప్రశ్నిస్తే?

భక్తి ఉన్నంత మాత్రాన ప్రశ్నించకూడదనేమీ లేదు. ప్రశ్నకు తగిన సమాధానం దొరికితే భక్తి మరింత పెరుగుతుంది. కార్యకారణ సంబంధాలను విశ్లేషించిన తరువాత ఏర్పడే భక్తిలో గాఢత ఎక్కువగా ఉంటుంది. కొడుకుకు ఏదైనా సందేహం వస్తే తండ్రిని ప్రశ్నిస్తాడు కదా! అనుమానం నివృత్తి చేసుకుంటాడు కదా! మరి జగత్తుకు తండ్రి అయిన దేవుడిని ప్రశ్నిస్తే మాత్రం తప్పేముంది. దేవుడు కూడా తనను నిలదీసే భక్తులను ఎక్కువ అనుగ్రహిస్తాడు. కత్తి పదునుతేలాలి అంటే సానబెట్టాలి. భక్తికీ అంతే! ఆటవికుడైన తిన్నడు పరమశివుడిని అంత తేలిగ్గా నమ్మలేదు. 'అసలు నువ్వెవరు?' అని ప్రశ్నించాడు. 'నీ జాడ ఎక్కడ?' అని నిలదీశాడు. భగవంతుడి జాడను తెలుసుకున్నాకే విశ్వసించాడు. పరమ భక్తుడిగా మారాడు. భాగవతం రాసిన పోతనామాత్యుడు పరమ భాగవతోత్తముడు. అయితేనేం. ఆయన దేవుడి గురించి బోలెడన్ని ప్రశ్నలు సంధించాడు.

# హనుమంతుడి పుత్రుడు మకరధ్వజుడు!





వాయుదేవుడి వరంతో అంజనాదేవి, కేసరిలకు జన్మించిన ఆంజనేయస్వామి సాక్షాత్తు పరమశివుని అవతారుడు. ప్రధానంగా రామాయణంలో శ్రీరాముని భక్తుడిగా పేరుగాంచాడు. ఇతర కొన్ని పురాణాలు, ఉపనిషత్తుల ప్రకారం ఆంజనేయస్వామికి భార్య సువర్చలాదేవి వున్న ట్టే ఆయనకు ఒక కొడుకు ఉన్నాడు. కానీ ఈ విష యం చాలామందికి తెలియదు. ఆంజనేయస్వా మి కొడుకు ఎవరు? అతని జన్మ రహస్యం%ొ% ఆం జనేయస్వామి ఆయన కొడుకును గుర్తించిన విధానం అన్నీ అద్భుతంగా జరిగిన సంఘటనలే.

రామాయణ కథ ప్రకారం సీతాదేవిని వెతక డానికి ఆంజనేయస్వామి లంకకు వెళతాడు. సీతాదేవిని అప్పగించమని ఆంజనేయస్వామి చేసిన హితబోధ రావణాసురుడికి నచ్చదు. అత ను సైన్యాన్ని పిలిచి ఆంజనేయుడి తోకకు నిప్పం టించమంటాడు. ఆంజనేయస్వామి నిప్పంటిం చిన తోకతో లంకంతా అంటించాడు. చివరకు లంక నుంచి తిరిగి రాములవారి చెంతకు వెళు తూ సముద్రంలో మునిగి తోకకున్న మంటను ఆర్పుకుని సేదతీరాడు. ఆంజనేయస్వామి సము ద్రంలో మునిగినప్పుడు ఆయన శరీరం నుంచి వెలువడిన ఒక స్వేదబిందువు జలకన్య నోటిలోకి ప్రవేశించడంతో ఆమె గర్భం దాలుస్తుంది. ఈ విషయం గ్రహించిన హనుమంతుడు సముద్రం నుండి బయటకు వెళ్ళిపోతాడు.

కొన్నిరోజుల తరువాత పాతాళరాజు మైరా వణుడి భటుల వలలో ఆ జలకన్య చిక్కుతుంది. మైరావణుడికి ఆహారంగా ఆ జలకన్యను భటులు రాజుదగ్గరకు తీసుకువెళతారు. ఈ క్రమంలోనే జలకన్య పొట్టకోసినప్పుడు ఆమె గర్భంలో ఓ వింత శిశువు కనిపిస్తాడు. ఆ శిశువు శరీరం సగ భాగం కోతిని సగభాగం చేపను పోలి ఉంటుంది. ఈవిధంగా రెండు రూపాలు కలిగి ఉన్నటువం టి ఆ జీవికి మకరధ్వజుడు అని నామకరణం చేశారు. మైరావణుడు అతన్ని ద్వారపాలకుడిగా నియమించాడు. మకరధ్వజుడు సాహసోపేత మైన యుద్ధవీరుడు.

రావణాసురుడు రాముడితో యుద్ధంచేసే సమయంలో రామలక్ష్మణులను బంధించి మైరా వణుడి కోటలో బంధించాడు. ఈ విషయం తెలు సుకున్న ఆంజనేయుడు రామలక్ష్మణులను విడి పించడానికి మైరావణపురానికి వెళతాడు. అక్క డ మకరధ్వజునితో హనుమంతుడు తలపడాల్సి న పరిస్థితి తలెత్తుతుంది. ఈ క్రమంలోనే మకర ధ్వజుని బలపరాక్రమాలను చూసి ఆంజనేయ స్వామి విస్మయానికి లోనై నీవు ఎవరి పుత్రుడవు ? అని అడుగుతాడు. మకరధ్వజుడు తాను హను మంతుడు పుత్రుడినని చెప్పగా ఆశ్చర్యపోయిన ఆంజనేయస్వామి తాను బ్రహ్మచారని చెప్తాడు. జరిగిన సంఘటనలన్నిటినీ కళ్లు మూసుకుని తన మనోనేత్రంతో హనుమంతుడు గుర్తుచేసుకు న్నాడు. అప్పుడే అతడికి తన స్వేద బిందువు జల కన్య నోటిలోకి పోవడం ద్వారా మకరధ్వజుడు జన్మించాడని భావించి, అతనిని ఆలింగనం చేసు కొని పరవశించిపోతాడు. మైరావణుని సంహ రించి రామలక్ష్మణులను విడిపిస్తాడు. మకరధ్వ జుడుని పాతాళానికి అధిపతిని చేసి రామలక్ష్మణు లను తీసుకుని వెళ్ళిపోతా డు ఆంజనే యస్వామి.

